## అరవింద్ కేజ్రీవాల్ బెయిల్ పిటిషన్‌పై తీర్పును రిజర్వ్ చేసిన సుప్రీంకోర్టు...

ఢిల్లీ: ఢిల్లీ మద్యం పాలసీకి సంబంధించి సీబీఐ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై సుప్రీంకోర్టు తీర్పును నిరజర్వ్ చేసింది. కేజ్రీవాల్ బెయిల్ పిటిషన్‌ను జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఉజ్జల్ భుయాన్ ధర్మాసనం గురువారం సుదీర్ఘంగా విచారించింది. కేజ్రీవాల్ తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించారు. లిక్కర్ పాలసీ కేసులో సీబీఐ దాఖలు చేసిన ఎఫ్ఐఆర్‌లో అసలు కేజ్రీవాల్ పేరు లేదని సింఘ్వీ వాదించారు. ఇటీవల కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ మంజూరు చేస్తూ సీఎం సమాజానికి ప్రమాదకరమేమి కాదని సుప్రీంకోర్టు పేర్కొందని, బెయిల్‌పై విడుదల చేయాలని రెండుసార్లు సుప్రీంకోర్టు, ఒకసారి ట్రయల్ కోర్టు ఆదేశించాయని ధర్మాసనానికి తెలిపారు. ఒకసారి ఎన్నికల ప్రచారం కోసం సుప్రీంకోర్టు కేజ్రీవాల్‌ను బెయిల్‌పై విడుదల చేసిందని, మరోసారి ఈడీ కేసులో బెయిల్ లభించిందని చెప్పారు. కేజ్రీవాల్ రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్నారని.. సమాజానికి ప్రమాదం లేదని వాదించారు. రెండేళ్లుగా సీబీఐ ఆయనను అరెస్టు చేయలేదని.. అయితే, జూన్ 26న మాత్రమే అరెస్టు చేశారని ఆరోపించారు. కేజ్రీవాల్ అరెస్ట్ ఒకరకంగా ఇన్సూరెన్స్ అరెస్ట్ అని ఆరోపించారు. సీబీఐ తరఫున అడిషనల్ సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు వాదనలు వినిపించారు. కేజ్రీవాల్‌కు బెయిల్ ఇవ్వడాన్ని వ్యతిరేకించారు. బెయిల్ కోసం మొదట ట్రయల్ కోర్టుకు వెళ్లాలని.. నేరుగా సుప్రీంకోర్టులో అప్పీల్ చేయడంపై అభ్యంతరం తెలిపారు. సీఎం ప్రత్యేకమైన వ్యక్తి అని.. అందుకు భిన్నమైన పద్ధతిని అవలంభిస్తున్నట్లు కనిపిస్తోందని ఏసీజీ పేర్కొన్నారు. అరవింద్ కేజ్రీవాల్ సుప్రీంకోర్టులో రెండు వేర్వేరు పిటిషన్లు దాఖలు చేశారు. సీబీఐ అరెస్టును సవాల్ చేయడంతో పాటు రెండో పిటిషన్‌లో బెయిల్ కోసం అప్పీల్ చేశారు. ఇంతకు ముందు ఆగస్టు 5న ఢిల్లీ హైకోర్టు కేజ్రీవాల్ బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించింది. ట్రయల్ కోర్టుకు వెళ్లాల్సిందిగా కోరింది. హైకోర్టులో కేజ్రీవాల్ బెయిల్‌ను వ్యతిరేకిస్తూ బెయిల్‌పై బయటకు వస్తే సాక్షులను ప్రభావితం చేసే అవకాశం ఉందని వాదించింది.

## బంగాళాఖాతంలో అల్పపీడనం.. ఇక తెలంగాణలో ఐదురోజులు భారీ వానలే..!

మొదటి పేజి తరువాయి

హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చ రిం చింది. నిన్నటి ఉపరితల ఆవర్తనం ప్రభావంతో ఇవాళ వాయువ్య బంగాళాఖాతం, ఉత్తరాంధ్ర %-% దక్షిణ ఒడిశా తీర ప్రాంతాల్లో అల్పపీడనం ఏర్పడిందని అమరావతి వాతావరణ కేంద్రం పేర్కొంది. దానికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం సగటు సముద్రమట్టానికి 7.6 కిలోమీటర్ల ఎత్తులో ఉందని.. ఎత్తుకు వెళ్లే కొలది నైరుతిదిశగా వంగి ఉందని.. రాబోయే రెండురోజుల్లో ఉత్తర దిశగా వైపు కదులుతుందని తెలిపింది. ఇక రుతుపవన ద్రోణి సూరత్‌గఢ్, రోహ్‌తక్, ఒర్రై, మండ్లా మీదుగా వాయువ్య బంగాళాఖాతం, ఉత్తరాంధ్ర-దక్షిణ ఒడిశా తీరంలోని అల్పపీడన కేంద్రం నుంచి ప్రయాణిస్తూ ఆగ్నేయ దిశగా తూర్పు మధ్య బంగాళాఖాతం వరకు విస్తరించి ఉందని తెలిపింది. తెలంగాణలో గురువారం నుంచి ఈ నెల 9 వరకు భారీ వర్షాలు కొనసాగుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. గురువారం ఆసిఫాబాద్, మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. శుక్రవారం ఆదిలాబాద్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని చెప్పింది. ఆసిఫాబాద్, నిర్మల్,నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, హైదరాబాద్, భువనగిరి, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. అలాగే, ఈ నెల 9 వరకు పలు జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు పడుతాయని హెచ్చరించింది.

## రేవంత్ రెడ్డి సర్కార్ కు బిగ్ రిలీఫ్.. జీవో 33ను సమర్థించిన హైకోర్టు

హైదరాబాద్ : రాష్ట్ర ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ప్రవేశాల కోసం జారీ చేసిన జీవో 33 విషయంలో తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టులో ఊరట లభించింది. ఎంబీబీఎస్ అడ్మిషన్లకు సంబంధించిన జీవో 33ను హైకోర్టు సమర్థించింది. పిటిషనర్ల స్థానికతను నిర్ధారించుకున్నాకే వారి దరఖాస్తులను పరిగణలోకి తీసుకోవాలని సూచించింది. ఈ మేరకు విద్యార్థుల స్థానికత(జీవో 33)పై దాఖలైన పిటిషన్ పై హైకోర్టు గురువారం తీర్పు వెలువరించింది. పిటిషన్ దాఖలు చేసిన విద్యార్థులు తెలంగాణ శాశ్వత నివాసులేనా కాదా అన్నది పరిశీలించాలని హైకోర్టు సూచించింది. ఇందుకోసం ప్రస్తుతం మార్గదర్శకాలు లేనందున కొత్తగా రూపొందించుకుని వాటిని పాటించాలని కాళోచాలజీ వర్సిటీకీ హైకోర్టు ఆదేశించింది. స్థానికత విషయంలో రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో పాటించాలని కాళోచాలజీ వర్సిటీకీ హైకోర్టు ఆదేశించింది. స్థానికత విషయంలో రాష్ట్ర ప్రభుత్వం 33ని సవాలు చేస్తూ పలువురు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ప్రభుత్వం తీసుకువచ్చిన సవరణ వల్ల తెలంగాణ విద్యార్థులకు నష్టం వాటిల్లుతుందని, ఇతర ఎవరైనా తెలంగాణలో ఇంటర్, దానికి ముందు రెండేళ్లు తెలంగాణలో చదివితే వారకి స్థానిక కోటా వర్తింపజేయండ అన్యాయమని పేర్కొన్నారు. ఈ నిర్ణయం వల్ల తెలంగాణలో పుట్టి పెరిగిన వారికి నష్టం కలుగుతుందని వాదించారు. వాదనలు విన్న న్యాయస్థానం ప్రభుత్వం జారీ చేసిన జీవోను సమర్థించింది.

## రాష్ట్రానికి హెూం మంత్రి లేకపోవడం వల్లే జైనూర్ లాంటి ఘటనలు

మొదటి పేజి తరువాయి

హెూం మంత్రి లేకపోవడం వల్లే శాంతి భద్రతల సమస్యలు తలెత్తుతున్నాయని, జైనూర్ లాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ మేరకు జైనూర్ ఘటనపై కేటీఆర్ ట్వీట్ చేశారు. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలంలో ఒక ఆదివాసీ మహిళపై జరిగిన అత్యాచారయత్నం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. అక్కడ జరిగిన హింసాత్మక చర్యల్లో అనేక ఆస్తుల విధ్వంసం జరగడం దురదృష్టకరం. బాధిత మహిళకు కేవలం లక్ష రూపాయల పరిహారం ఇచ్చి చేతులు దులుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నించడం దుర్మార్గం. ఉద్రిక్తతలు పెచ్చరిల్లుతున్నాయని ముందస్తు సమాచారం ఉన్నా వాటిని నివారించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందింది అని కేటీఆర్ మండిపడ్డారు. జైనూర్‌లో తక్షణమే శాంతి నెలకొనేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. బాధిత మహిళకు మెరుగైన వైద్యం అందించి, నిందితుడికి కఠిన శిక్ష పడేలా చూడాలి. అల్లర్లలో ఇళ్లు, షాపులు కోల్పోయినవారికి సాయంగా నిలవాలి. పూర్తి స్థాయి హెూం మంత్రి లేకుండానే తొమ్మిది నెలలుగా రాష్ట్రాన్ని నడపడం వల్లనే తరచూ ఇటువంటి శాంతిభద్రతల సమస్యలు తలెత్తుతున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలంలో ఒక ఆదివాసీ మహిళపై జరిగిన అత్యాచారయత్నం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. అక్కడ జరిగిన హింసాత్మక చర్యల్లో అనేక ఆస్తుల విధ్వంసం జరగడం దురదృష్టకరం. బాధిత మహిళకు కేవలం లక్ష రూపాయల "పరిహారం" ఇచ్చి చేతులు దులుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం..

## ఈ దుర్మార్గానికి నువ్వు కారణం కాదా జగన్?... దేవినేని ఉమా

మొదటి పేజి తరువాయి

మొసలి కన్నీరు కార్చడానికి విజయవాడ నగరంలో పట్టుమని కొన్ని నిమిషాలు ఓదార్పు కార్యక్రమం చేశాడని పేర్కొన్నారు. పనిచేసే ప్రభుత్వం మీద విషం చిమ్మేందుకు కుట్రలు, కుతంత్రాలతో, నీచపు బుద్ధితో వచ్చాడని విమర్శించారు. గత ఐదేళ్లలో అన్ని వ్యవస్థలను నాశనం చేశారని మండిపడ్డారు. బుడమేరు డైవర్షన్ కాలువ నుంచి 37,555 క్యూసెక్కుల వరద ప్రవాహాన్ని కృష్ణా నదికి తరలించడానికి రూ. 464 కోట్లతో చంద్రబాబు టెండర్లు పిలిపించారని, పనులు మొదలు పెట్టారని, దాదాపు రూ. 150 కోట్ల వరకు ఖర్చు పెట్టారని దేవినేని ఉమా వెల్లడించారు. కానీ, ఐదేళ్ల వైసీపీ పాలనలో పనులు నిలుపుదల చేసి, ఇవాళ వరదలకు కారణమయ్యారు... ఈ దుర్మార్గానికి నువ్వు (జగన్) కారణం కాదా? అంటూ నిలదీశారు. చంద్రబాబు పాలనలో ఐదేళ్లలో రూ. 68 వేల కోట్లు ఖర్చు పెడితే, జగన్ పాలనలో రూ. 32 వేల కోట్లు ఖర్చు పెట్టారు... బుడమేరు కాలువ పనులను ఎందుకు నిలుపుదల చేశావ్? అని ప్రశ్నించారు. ఇవాళ ఈ లక్షలాది మంది వరద బాధితులకు సమాధానం చెప్పు అని డిమాండ్ చేశారు. ఇంత నష్టం జరిగింది నీ తప్పుడు నిర్ణయాల వల్లే కాదా? నీ అహంకార పూరిత నిర్ణయాల వల్లే కాదా? నీ మూర?పు నిర్ణయాల వల్లే కాదా? నీ రివర్స్ టెండరింగ్ ల వల్లే కాదా? ప్రజలు ఏం పాపం చేశారని జరిగే పనులను ఆపేశావ్? అంటూ ధ్వజమెత్తారు. చంద్రబాబు మీద కేసు పెట్టండి, దేవినేని ఉమా మీద కేసు పెట్టండి అంటూ ఆ పనులు చేసే ఏజెన్సీలపై ఒత్తిడి తీసుకువచ్చే వారని ఉమా ఆరోపించారు. "బుడమేరు ఆక్రమణల కారణంగా వరద బీభత్సం సృష్టిస్తే... మొన్న వచ్చి పైశాచిక ఆనందం పొందేందుకు బురద చల్లుతావా? మళ్లీ నిన్న వచ్చి బురద చల్లావు... సిగ్గుందా నీకు? విజయవాడ కరకట్ట గోడలు నువ్వు నిర్మాణం చేశావా? చంద్రబాబు ప్రభుత్వం నాడు 2.3 కిలోమీటర్ల మేర కరకట్ట గోడ నిర్మించింది. వందల కోట్లతో ఆ నిర్మాణం చేపట్టాం. మీ ప్రభుత్వం రాగానే ఆ పనులు ఆపేశావు... టీడీపీ నేతలు ధర్నాలు చేస్తే మళ్లీ పనులు ప్రారంభించావు. విజయవాడలో రిటైనింగ్ వాల్ నేను కట్టానని ముద్దులు పెట్టించుకుంటావా? ఆ గోడ దగ్గర తైతక్కలాడతావా? గత ప్రభుత్వాలు రిటైనింగ్ వాల్ గురించి పట్టించుకోకపోతే చంద్రబాబు శ్రీకారం చుట్టారు. కానీ నువ్వు... అంతా నేనే కట్టానంటూ సొల్లు కబుర్లు చెబుతావా?" అంటూ ఉమా నిప్పులు చెరిగారు. ఇక, ప్రభుత్వ సహాయక చర్యల గురించి చెబుతూ... స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబే జిల్లా కలెక్టరేట్ లో బస చేసి యంత్రాంగాన్ని పరుగులు తీయిస్తున్నారని ఉమా వివరించారు. జేసీబీ పైనే 22 కిలోమీటర్లు ప్రయాణం చేసి బాధితులకు ధైర్యం చెప్పారని వెల్లడించారు. పిల్లలకు పాలు దగ్గర్నుంచి, ప్రతి ఒక్కరికీ భోజన సదుపాయం వరకు... బుడమేర ముంపు బాధితులకు సాయం చేయడానికి ముఖ్యమంత్రి సహా అధికార యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు రంగంలోకి దిగారని ఉమా తెలిపారు.

# చంద్రబాబు ఆశలపై వరద 'గండి' ..!

మొదటి పేజి తరువాయి



ఆరోజే ముహూర్తం కూడా నిర్ణయించుకున్నారు. దీనికి ప్రధాని నరేంద్ర మోడీని కూడా ఆహ్వానించాలని నిర్ణయించారు. అయితే.. రాష్ట్రం ఎదుర్కొంటున్న వరుస విపత్తులతో 100 రోజుల పండుగను నిర్వహించలేని పరిస్థితి ఏర్పడింది. అంతేకాదు.. ఈ నెల 1నాటిని ముఖ్యమంత్రిగా చంద్రబాబు తొలిసారి ప్రమాణ స్వీకారం చేసి 30 ఏళ్లు పూర్తయిన నేపథ్యంలో హైదరాబాద్‌లో నూ పెద్ద ఎత్తున కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. బాలయ్య పంక్షన్‌లోనే దీనిని నిర్వహించాలని భావించారు. దీనికి అదనంగా కూడా.. కూటమి పార్టీల నేతలు .. కార్యక్రమాలకు ప్లాన్ చేశారు. కానీ, అదే రోజు.. వరద చుట్టుముట్టడంతో.. చంద్రబాబు పంక్షన్లు మానేసి వరద బురదలో ప్రజలను కలుసుకోవాల్సి వచ్చింది. ఇక, ఇప్పుడు 100 రోజుల కూటమి సర్కారు వేడుకను కూడా.. నిర్వహించే పరిస్థితి లేదని తెలుస్తోంది. ఇక, కూటమి సర్కారు వచ్చిన తర్వాత.. వరుసగా విపత్తులు చోటు చేసుకుంటున్నాయి. భారీ వర్షాలతో కర్నూలు ఇబ్బంది పడినప్పుడు.. చంద్రబాబు అక్కడ పర్యటించారు. ఆ తర్వాత.. వ్యవస్థలను గాడిలో పెట్టేందుకు ప్రయత్నిస్తున్న క్రమంలో తొలి రెండు నెలలు కూడా.. రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ వర్సెస్ టీడీపీ మధ్య జరిగిన దాడులు.. హత్యలు సర్కారుకు తలనొప్పిగా మారాయి. ఆ తర్వాత.. మదన పల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఫైళ్లు దహనం కావడం.. దీని నుంచి బయటకు వస్తే.. పోలవరం ఫైళ్లు దహనం కావడం వంటివి వరుసగా చోటు చేసుకున్నాయి. ఇక, ఇటీవల అనకాపల్లి ఫార్మా సెజ్‌లో చోటు చేసుకున్న దారుణంలో 10 మందికిపైగా కార్మికులు మృతి చెందారు. పదుల సంఖ్యలో గాయపడ్డారు. ఇక, తాజాగా వరదల కారణంగా.. అధికారిక లెక్కల ప్రకారమే 24 మంది మృతి చెందారు. లక్షల సంఖ్యలో ప్రజలు నిరాశ్రయలయ్యారు. 1,69,370 ఎకరాల్లో సాధారణ పంటలు, 18,424 ఎకరాల్లో ఉద్యాన పంటలకు నష్టం జరిగింది. 60 వేల కోళ్లు, 222 పశువులు చనిపోయాయి. రాష్ట్ర వ్యాప్తంగా 3,973 కిలోమీటర్ల మేర రోడ్లు, 22 విద్యుత్ సబ్ స్టేషన్లు దెబ్బతిన్నాయి. వీటి నుంచి కోలుకుని పరిస్థితిని చక్కదిద్దేందుకు ఎంత లేదన్నా.. నెల రోజుల సమయం పడుతుంది. సో మొత్తానికి చంద్రబాబు 100 రోజుల పండుగపైనా వరద గండికొట్టినట్టయింది.

## ఏఐ హబ్ గా తెలంగాణా.. గ్లోబల్ ఏఐ సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి విజన్!

మొదటి పేజి తరువాయి



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఈ సదస్సును లాంచనంగా ప్రారంభించారు .

తెలంగాణాలో ఏఐ డెవలప్మెంట్ కు 25 అంశాలతో రోడ్ మ్యాప్

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, కృత్రిమ మేధా పరిజ్ఞానాన్ని ఉపయోగించటానికి, పరిశోధనలను ప్రత్సహించటానికి, ఏఐ పర్యావరణాన్ని ఏర్పాటు చేయటానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ భాగస్వాములతో కలసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఏఐ సిటీ లోగోను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. తెలంగాణాలో ఏఐ డెవలప్మెంట్ కు 25 అంశాలతో రోడ్ మ్యాప్ ను రిలీజ్ చేశారు సీఎం రేవంత్ రెడ్డి.

ఏఐ పై సీఎం రేవంత్ రెడ్డి విజన్

తెలంగాణా ప్రగతిలో ఏఐ కూడా భాగస్వామ్యం అవుతుందని ఈ మేరకు అనేక అంశాలపై తన విజన్ ను తెలియజేశారు. వచ్చే 5 ఏళ్ళలో కోటి మందికి ఏఐ సేవలు అందించనున్నట్లు తెలియజేశారు. విద్యా, వ్యవసాయం, ఆరోగ్యం, పరిశ్రమల వంటి రంగాలలో ఉత్పాదకతను మెరుగు పరిచే ఏఐ గురించిన పరిజానాలు, వివిధ రంగాలపై ఏఐ ప్రభావం వంటి పలు అంశాలను ఈ సదస్సులో లోతుగా చర్చిస్తున్నారు.

రాష్ట్రం ఒక ట్రిలియన్ ఆర్థిక శక్తిగా ఎదగటానికి ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్: మంత్రి శ్రీధర్ బాబు

అంతకు ముందు రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, కృత్రిమ మేధ ఉపయోగానికి, ఏఐ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. ప్రజాస్వామ్య పద్ధతులకు కట్టుబడి ఉంటూనే, ఏఐ వినియోగంపై కచ్చితమైన నియంత్రణలు అమలు చేయాలని భావిస్తున్నట్లు, సంబంధిత సంస్థలతో కలసి పనిచేస్తున్నట్లు చెప్పారు. నిరంతర ఆర్థిక అభివృద్ధికోసం ఏఐను వినియోగిస్తున్నట్లు పేర్కొన్నారు. రానున్న సంవత్సరాలలో రాష్ట్రం ఒక ట్రిలియన్ ఆర్థిక శక్తిగా ఎదగాలని కృషిచేస్తున్నట్లు పేర్కొన్నారు.

పలు ఏఐ సంస్థలతో భాగస్వామ్య ఒప్పందాలు చేసుకున్న తెలంగాణా సర్కార్

రాష్ట్రాన్ని ఏఐ బేస్డ్ పవర్ గా తీర్చిదిద్దనున్నట్లు, హైదరాబానట్ లో ఏఐ సిటీ ఉత్తమ పరిశోధనా, సృజనాత్మక ప్రోత్సాహకంగా పని చేస్తుందనీ మంత్రి చెప్పారు. ఏఐ సిటీలో ఏఐ స్కూల్ ఆఫ్ ఎక్సెలెన్స్ ను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ప్రతి డిపార్ట్ మెంటులో ఒక ఏఐ ఏజెంటు ను నియమించటం చేస్తామన్నారు. పాఠశాల విద్యలో ఏఐ ను ప్రవేశపెట్టటం కూడా రోడ్ మ్యాప్ లో భాగమన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం పలు ఏఐ సంస్థలతో భాగస్వామ్య ఒప్పందాలు కూడా కుదుర్చుకుంది.

## ఉక్రెయిన్‌తో చర్చలకు ఒకే అన్న పుతిన్.. మధ్యవర్తులుగా భారత్, చైనా, బ్రెజిల్

మొదటి పేజి తరువాయి

ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలు కూడా తీవ్రంగా కృషి చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా రష్యా అధ్యక్షుడు పుతిన్ కీలక ప్రకటన చేశారు. ఉక్రెయిన్‌తో యుద్ధాన్ని ముగించడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. రెండు వర్గాల మధ్య చర్చలకు భారతదేశం, చైనా, బ్రెజిల్ మధ్యవర్తిత్వం వహించవచ్చని ఆయన అన్నారు. రష్యాలోని వ్లాడివోస్టాక్ నగరంలో జరిగిన ఈస్టర్న్ ఎకనామిక్ ఫోరమ్‌లో జరిగిన ప్రశ్నోత్తరాల సెషన్‌లో పుతిన్ మాట్లాడుతూ, ఉక్రెయిన్‌తో శాంతి చర్చలను తాము ఎప్పుడు నిరాకరించలేదు. అయితే ఇస్తాంబుల్ ఒప్పందం ఆధారంగా జరగాలని అన్నారు. ఇటీవల ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఉక్రెయిన్ పయిన్ ర్యటన నుంచి తిరిగి వచ్చిన తర్వాత రష్యా అధ్యక్షుడి నుంచి శాంతి చర్చలకు అనుకూలంగా ఉన్నట్లు ప్రకటన వెలువడటం గమనార్హం. గతంలో చర్చల ఆలోచనకు సిద్ధంగా లేని పుతిన్ ఇప్పుడు యుద్ధానికి ముగింపు పలుకుతానని పేర్కొనడంతో ప్రపంచ దేశాల నాయకులు కూడా సంతోషం వ్యక్తం చేస్తున్నారు. రష్యాలోని కుర్స్క్ ప్రాంతంలో ఉక్రెయిన్ వేలాది మంది సైనికులతో దాడి చేసి దానిని స్వాధీనం చేసుకున్నప్పుడు కూడా చర్చల ఆలోచనను తిరస్కరించిన పుతిన్ తాజాగా ఉక్రెయిన్‌తో చర్చలకు సిద్ధంగా ఉన్నట్లు తెలపడం గమనార్హం.

## ఏపీ పింఛన్ల పంపిణీలో అక్టోబర్ నుండి కొత్త విధానం!!

మొదటి పేజి తరువాయి

ఏపీ రాష్ట్ర ప్రజల పింఛన్ల పంపిణీల అవకతవకలను నివారించే క్రమంలో తాజా నిర్ణయం తీసుకున్న ఏపీ ప్రభుత్వం కొత్త విధానంలో పింఛన్లు అందించడానికి రంగం సిద్ధం చేస్తుంది. ఏపీలో సీఎం చంద్రబాబు ప్రభుత్వం రాష్ట్రంలో పింఛన్ పంపిణీల విషయంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా లబ్ధిదారులకు నేరుగా చేరేలా పలు కీలక నిర్ణయాలు తీసుకుంటుంది.

పించన్ల పంపిణీలో అవకతవకలకు చెక్ పెట్టేలా

ఈ క్రమంలోనే తాజాగా మరొక సంచలన నిర్ణయం తీసుకున్న ఏపీ ప్రభుత్వం పింఛన్ల పంపిణీలో అవకతవకలు జరగకుండా ఉండేందుకు ఎల్ 1ఆర్డీ రిజిస్టర్డ్ వేలిముద్ర స్కానర్ లను కొనుగోలు చేసేందుకు నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు గ్రామ, వార్డు సచివాలయాల శాఖకు రాష్ట్ర ప్రభుత్వం 53.70 కోట్ల రూపాయలను కేటాయించింది.

డివైజ్ ల కొనుగోలుకు టెండర్ల ఆహ్వానం

యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా రాష్ట్ర ప్రభుత్వాలకు ఆధునిక ఎల్ 1 ఆర్డి డివైజ్ లను తక్షణం కొనుగోలు చేసుకోవాలని సూచించడంతో ఏపీ ప్రభుత్వం కూడా ఈ నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ ద్వారా డివైజ్ ల కొనుగోలుకు టెండర్లను ఆహ్వానించి నెలాఖరులోగా వాటిని సేకరించాలని చంద్రబాబు సర్కార్ నిర్ణయించింది.

అక్టోబర్ నుంచి ఎల్ 1 ఆర్డి డివైజ్ లతో పెన్షన్లు

ఎల్ 1 ఆర్డి తో పాటు, 1.3 లక్షల స్కానర్ లను ఈ మేరకు కొనుగోలు చేయనున్నారు. అక్టోబర్ నుంచి ఎల్ 1 ఆర్డి డివైజ్ లు ఉపయోగించి పెన్షన్లు పంపిణీ చేయనున్నట్టు సమాచారం. అయితే అక్టోబర్ నుంచి ఈ డివైజ్ ల ద్వారా పెన్షన్ల పంపిణీ జరుగుతుందా అన్నదానిపైన త్వరలోనే స్పష్టత రానుంది.

ఈ విధానం సత్ఫలితాలను ఇస్తుందా ?

పెన్షన్ల పంపిణీలో జరుగుతున్న అవకతవకలను నివారించి పారదర్శకంగా పెన్షన్లు పంపిణీ చేసేందుకు ఈ విధానాన్ని త్వరలోనే ప్రారంభించనుంది ఏపీ సర్కార్. గత ప్రభుత్వ హయాంలో పెన్షన్ల పంపిణీలోనూ అవకతవకలు జరిగాయని భావించిన సర్కార్ తాజా విధానంతో పారదర్శక పెన్షన్ విధానాన్ని తీసుకురానుందని సమాచారం. మరి ఈ డివైజ్ లు వచ్చిన తర్వాత పించన్ల పంపిణీ ఎలా జరుగుతుందో చూడాల్సిందే.

## రాష్ట్రంలో 27,862 విద్యాసంస్థలకు ఉచిత విద్యుత్ సరఫరా: భట్టివిక్రమార్క

మొదటి పేజి తరువాయి

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... గురువులకు తమ ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తోందన్నారు. తెలంగాణలో పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు, వరదల కారణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కార్యక్రమానికి హాజరుకాలేకపోయారని తెలిపారు. మన విద్యావ్యవస్థ ప్రస్తుత కంపెనీల అవసరాలకు అనుగుణంగా లేదన్నారు. మన విద్యావ్యవస్థ ఇంకా మారాల్సి ఉందని పేర్కొన్నారు. అందుకే స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని తాము నిర్ణయించుకున్నామన్నారు. రాష్ట్రంలోని ఐటీలను అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లుగా మారుస్తున్నట్లు తెలిపారు. మన విద్యార్థులు అంతర్జాతీయంగా పోటీపడేలా తీర్చిదిద్దాలని భావిస్తున్నామన్నారు. అదృష్టం కొద్దీ మన రాష్ట్రంలో ఆదర్శమైన గురువులు ఉన్నట్లు చెప్పారు. ప్రభుత్వ నిర్ణయాలను వారు చాలా చక్కగా అమలు చేస్తున్నారని కితాబునిచ్చారు. ఇంగ్లీష్ మీడియంను పైలట్ ప్రాజెక్టుగా అమలు చేసినప్పుడు ఎంతో సహకరించారని గుర్తు చేసుకున్నారు. గురువులు ఎంతో గొప్పవాళ్లైతే సమాజం కూడా అంతే గొప్పగా మారుతుందన్నారు.

## సీఎం రేవంత్ పై కేసీఆర్ గురి - అనూహ్య నిర్ణయం..!!

మొదటి పేజి తరువాయి

రాజకీయంగా స్తబ్దుగా ఉన్నారు. ఇక, ఇప్పుడు తిరిగి యాక్టివ్ కావాలని నిర్ణయించారు. రేవంత్ సర్కార్ పై రాజకీయ పోరాటానికి సిద్ధమవుతున్నారు. ఇక పార్టీ..ప్రజల్లోనే ఉండాలని డిసైడ్ అయ్యారు. అందులో భాగంగా ఈ నెల 11న పార్టీ కీలక సమావేశం ఏర్పాటు చేసారు.

కేసీఆర్ కార్యాచరణ

మాజీ సీఎం కేసీఆర్ రాజకీయంగా కొత్త కార్యాచరణతో సిద్ధం అవుతున్నారు. ఈనెల 11న తెలంగాణ భవన్‌లో పార్టీ శ్రేణులతో కేసీఆర్ సమావేశం కానున్నారు. పార్టీ ముఖ్యనేతలందరూ హాజరు కావాలని ఇప్పటికే నేతలకు సందేశాలు వెళ్లాయి. తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించేందుకు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసారు. ఈ సమస్యలపై... ఈ సమావేశంలో ప్రధానంగా రైతుల సమస్యలు, కాంగ్రెస్ ఇచ్చిన హామీలు, వాటిని అమలు చేయడంలో విఫలమవ్వడం తదితర అంశాలను ప్రజల్లోకి ఏవిధంగా తీసుకువెళ్లాలన్న దానిపై కేసీఆర్ నేతలతో చర్చించనున్నారు.

పార్టీ నేతలతో భేటీ

కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కేసీఆర్ నిర్ణయించినట్లు తెలుస్తోంది. రాజకీయంగా ప్రభుత్వం పైన పోరాటంతో పాటుగా ప్రజల్లోనే ఉండేలా కేసీఆర్ కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారం తరువాత కేసీఆర్ ప్రజల్లోకి రాలేదు. ప్రస్తుతం రాష్ట్రంలో చర్చనీయాంశాలుగా మారిన రుణమాఫీ, రైతు భరోసా, హైడ్రా, జీవో నెంబర్ 46, పెన్షన్లు ఇలా రకరకాల సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ ఎలా ముందుకు వెళ్లాలనేది కేసీఆర్ ఈ సమావేశంలో దిశా నిర్దేశం చేయనున్నారు. ఇక పూర్తి స్థాయిలో పార్టీ పైన దృష్టి పెట్టాలని కేసీఆర్ భావిస్తున్నట్లు తెలుస్తోంది.

ప్రజల్లోకి కేసీఆర్

రైతుల సమస్యలపై జిల్లాల పర్యటనలు చేయాలని కేసీఆర్ ప్లాన్ చేస్తున్నారు. ఈ నెల 11న సమావేశంలో దీనికి సంబంధించి ముహూర్తం ఖరారు చేయనున్నారు. రైతులు, మహిళలు, మేధావులతో సమావేశాల ఏర్పాటుకు నిర్ణయించారు. కొద్ది రోజుల్లో స్థానిక పంచాయతీ ఎన్నికలు రానున్నాయి. దీంతో, పార్టీ శ్రేణుల్లో జోష్ నింపటంతో పాటుగా ప్రతిపక్ష పాత్రలో మరింత యాక్టివ్ కావాలని డిసైడ్ అయ్యారు. కేసీఆర్ పార్టీ పరంగా ఎలాంటి ప్రణాళికలతో ముందుకు వెళ్లాలో ఈ నెల 11న జరిగే పార్టీ సమావేశంలో స్పష్టత ఇవ్వనున్నారు.

## వలంటీర్లకు ఓకే..చంద్రబాబు పెద్ద మార్పు..!

మొదటి పేజి తరువాయి

వారంతా కార్యకర్తలేనని.. పేర్కొంటూ పెద్ద ఎత్తున ప్రచారం చేశారు. అనంతరం.. వారిని ఎన్నికల సంఘం ఎన్నికల విధులకు దూరం పెట్టింది. తర్వాత.. కూటమి సర్కారు వచ్చిం ది. దీంతో వారికి అవకాశం ఇస్తారని.. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు వేతనం ఇస్తారని భావించారు. ఎన్నికలకుముందు..వలంటీర్లను తీసేయబోమని.. వారికి వేతనాలను రూ. 5 వేలు కాదు.. రూ. 10వేలకు పెంచి ఇస్తామని చంద్ర బాబు ప్రకటించారు. దీని ప్రకారం.. తమకు న్యాయం చేయాలని.. కొన్నాళ్లుగా వలంటీర్లు కోరుతున్నారు. అయితే.. ప్రభుత్వం మాత్రం వారి విషయాన్ని పక్కన పెడుతూ వచ్చింది. ఇంతలోనే ప్రతి నెలా 1న పింఛన్ల పంపిణీకి కూడా.. వారిని వినియోగించ లేదు. వార్డు, గ్రామ సచివాలయాల సిబ్బందితోనే వాటిని పంపిణీ చేస్తున్న విషయం తెలిసిందే. అయితే.. ఇప్పుడు వలంటీర్ల సేవలకు చంద్రబాబు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. వరదలు, విపత్తుల కారణంగా.. ప్రజల వివరాలు తెలుసుకునేందుకు సరైన యంత్రాగం లేకపోవడమే. అంతేకాదు.. స్థానికంగా ప్రజల వివరాలు తెలిసిన వారు ఎవరైనా ఉంటే వారు వలంటీర్లే. అధికారులు ఆయా వివరాలు తెలుసుకోవాలం టే.. వారం రోజుల సమయం పడుతుంది. అందుకే వ్యూహాత్మకంగా చంద్రబాబు వలంటీర్లను తీసేసుకున్నారు. కృష్ణా, గుంటూరు, ఏలూరు జిల్లాల్లోని వరద ప్రభావిత ప్రాంతాల్లో బుధవారం నుంచి వలంటీర్ల సేవలు అందుబాటులోకి వచ్చాయి. వీరిలో సగం మందిని ఆహార పొట్లాల పంపిణీకి, తయారీకి వినియోగించుకుంటున్నారు. మరికొందరిని ఎన్యూమరేషన్ లెక్కల కోసం వినియోగించాలని నిర్ణయించారు. దీంతో బుధవారమే కలెక్టర్లు ఈ మేరకు వలంటీర్లను పిలిచి.. వారికి సేవలు అందించారు. అయితే.. ఇక్కడో కొత్త వివాదం తెరమీదికి వచ్చింది. వలంటీర్లలో ఎన్నికలకు ముందు రాజీనామాలు చేయని వారిని మాత్రమే ప్రస్తుతం విధుల్లోకి తీసుకుంటున్నారు. ఎన్నికలకు ముందు వైసీపీ నాయకుల ఒత్తిడికి తలొగ్గిన వారిని.. రాజీనామాలు చేసిన వారిని మాత్రం పక్కన పెడుతున్నారు. దీంతో వారు ఆందోళనకు దిగుతున్నారు. కాగా.. ప్రస్తుతం విధుల్లోకి తీసుకున్న వలంటీర్లకు సంబంధించి ఎక్కడా ప్రభుత్వం ప్రకటన చేయకపోవడం గమనార్హం.

## వనపర్తి లో ప్రారంభమైన బీజేపీ సభ్యత్వం!!



నాగర్ కర్నూల్ వనపర్తి(గౌతమ్ న్యూస్): వనపర్తి పట్టణం మున్సిపాలిటీలో పట్టణ బిజెపి ఆధ్వర్యంలో గురువారం సభ్యత్వ కార్యక్రమాన్ని పట్టణ బిజెపి అధ్యక్షులు బచ్చు రాము ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు దుప్పల్లి నారాయణ పాల్గొని వనపర్తి పట్టణంలోని ప్రతి బూతు నుండి 200 కు మించి సభ్యత్వాలను నమోదు చేసే విధంగా ప్రణాళికలు రూపొందించి అందరినీ భాగస్వామ్యం చేయాలని రాబోయే మున్సిపల్ ఎలక్షన్లకు ఇదొక మంచి అవకాశం గా భావించి ప్రతి ఒక్క ఓటరును కలిసి సభ్యత్వాలను చేస్తే వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి అత్యధిక సీట్లు వస్తాయని దీనికి తగ్గట్టుగా ప్రణాళికలు రూపొందించుకొని పట్టణ శాఖ కలిసికట్టుగా పనిచేయాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో సభ్యత్వ కన్వీనర్ మాజీ జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకటరెడ్డి ఓబిసి మోర్చా అధికార ప్రతినిధి శ్రీశైలం, చిత్తారి ప్రభాకర్ ప్రధాన కార్యదర్శి రామన్ గౌడ్, ఉపాధ్యక్షులు సీతారాములు, సుమిత్రమ్మ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు రాధమ్మ మాజీ అధ్యక్షురాలు కల్పన పట్టణ పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

### శ్రీ విజయ సాయి సెంట్రల్ హైస్కూల్





మెట్ పల్లి (గౌతమ్ న్యూస్): పట్టణంలోని ప్రముఖ విద్యా సంస్థ అయినా శ్రీ విజయ సాయి సెంట్రల్ హై స్కూల్ లో గురువారం రోజు సర్వేపల్లి రాధాకృష్ణ జన్మ దినాన్ని పురస్కరించుకుని ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థులు ఉపాధ్యాయ పాత్రనుపోషించి అలరించినారు. పాఠశాల కరస్పాండెంట్ పుల్ల ప్రదీప్ మాట్లాడుతూ విద్యార్థి అజ్ఞాన అంధకారాన్ని తొలగించి విజ్ఞానాన్ని నింపేవాడు ఉపాధ్యాయుడు అని అన్నారు.. పాఠశాల డైరెక్టర్స్ పుల్ల లక్ష్మీ మరియు పుల్ల శ్రీ రామ్ భూపాల్ ఉపాధ్యాయులను శాలువాతో సత్కరించి గౌరవించారు. విద్యార్థులు ఉపాధ్యాయులకు పూలగుచ్చాలు ఇచ్చి పాదాలకు నమస్కరించారు.



## సైబర్ నేరలపై ప్రతి ఒక్కరు జాగ్రత్త పటించాలి!!

### పెద్దకొత్తపల్లి ఎస్సై సతీష్ పిలుపు!!



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): గత కొంతకాలంలోకి సైబర్ నేరగాలని రకరకాల మాయమాటలతో నట్టేట ముంచుతున్నారని ఇందుకోసం ప్రతి ఒక్కరు సైబర్ నేరాల పట్ల అవగాహన పొందాలని పెద్దకొత్తపల్లి ఎస్సై సతీష్ పిలుపునిచ్చారు, తెలంగాణ రాష్ట్రంలో మరియు ముఖ్యంగా నాగర్కర్నూల్ జిల్లాల్లో సైబర్ నేరగాళ్లు డేగ కన్ను వేశారని ఇటీవల ప్రభుత్వం 2 లక్షల రూపాయల రుణమాఫీ చేసిన నేపథ్యంలో బ్యాంకులలో రైతుల డబ్బులను సైబర్ మోసగాళ్లు రకరకాల ఫోన్ కాల్స్ ద్వారా పాల్పడే ప్రమాదం ఉందని ఆయన సందర్భంగా అన్నారు, గ్రామాలలో చదువుకున్న విద్యావంతులు ప్రభుత్వ ఉద్యోగులు రాజకీయ నాయకులు ప్రతి ఒక్కరికి సైబర్ నేరాల గురించి జరుగుతున్న మోసాలను తెలియజేసి చైతన్యం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు, సైబర్ నేరనాలను అరికట్టడానికి పెద్దకొత్తపల్లి మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ప్రజలను పోలీస్ శాఖ ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటూ సైబర్ మోసాలను అరికడుతున్నామని వ్యక్తిగత వివరాలను బ్యాంకింగ్ వివరాలను ఇతరుల వ్యక్తులకు తెలపకుండా జాగ్రత్త వహించాలని ఆయన కోరారు, అంతే కదా అపరిచిత వ్యక్తులతో సోషల్ మీడియాలో స్నేహం చేయడం మంచిది కాదని గూగుల్లో కస్టమర్ కేర్ నెంబర్ ను లాక్ చేసి పెట్టుకోవాలని బ్యాంకు డోర్ ద్వారా ఉద్యోగులమంటూ ఇతర వెబ్సైట్ లో వచ్చే ఫోన్ కాల్స్ ను ఈ మెయిల్స్ ను నమ్మవద్దు అని ఆయన కోరారు, అపరిచిత వ్యక్తులు సైబర్ మోసాలకు పాల్పడడానికి రకరకాల జిమ్మిక్కులు మోసపూరితమైన మాటలతో ప్రజలను అమాయకంగా బలి తీసుకుంటున్నారని ఇందుకోసం ముఖ్యంగా విద్యావంతులు చదువుకున్న మేధావులు సైబర్ మూసాల పైన జాగ్రత్తగా ఉంటూ ఇతర వ్యక్తులను కూడా అవగాహన కల్పించే విధంగా కృషి చేయాలని ఎస్ఐ సతీష్ కోరారు,





## సహాయక చర్యలో గ్రామస్తులు మరియు యువకులు!!

### ఒంటరి మహిళ ఇంట్లోకి చొరబడిన నీటిని తొలగించుట







టేకులపల్లి (గౌతమ్ న్యూస్): రామచంద్ర పేట గ్రామపంచాయతీ లోని మూడో వార్డు ఈసం రాంబాయి మరియు మాజీ 3వార్డు మెంబర్ గట్టు వెంకటేష్ వాసం పిచ్చమ్మ ఇంట్లోకి చేరిన వర్షపు నీటితో నిండిన ఇల్లు కావున వార్డు ప్రజలు యువకులు స్వచ్ఛందంగా సైడ్ డ్రైనేజీ కాలువలు లేకపోవడం వల్ల వర్షపు నీరు తో నిండడం జరిగింది కావున స్వచ్ఛందంగా మహిళలు యువకులు వచ్చి కాలువలు తీసి నీటిని తొలగించడం జరిగింది మూడో వార్డు ప్రజలు ఇళ్లల్లోకి నీరు చేరకుండా ఉండుట కొరకు సైడ్ డ్రైనేజీలు కావాలని వేడుకుంటున్నారు

# వినాయక చవితికి మండపాలు సిద్ధం!!

### తెలంగాణలో వినాయక చవితి పండుగ ఏర్పాట్లు!!

### భక్తులను ఆకట్టుకున్న విగ్రహాలు!!

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): ప్రతి సంవత్సరం భాద్రపద మాసం శుక్ల చతుర్థి హస్తా నక్షత్రం రోజు పార్వతి పరమేశ్వరుడు కుమారుడైన వినాయకుడు జన్మించిన దినం రోజు ఈ పండుగను హిందువులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా వైభవంగా నిర్వహించుకుంటారు, ఈ పండుగను కుల, మతం, అని తేడా లేకుండా ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు, భారతీయ





సంస్కృతిలో అతి ముఖ్యమైన పండుగగా వినాయక చవితి ఒకటిగా జరుపుకుంటారు పార్వతీ పరమేశ్వరులకు జన్మించిన వినాయకుడు (గణనాథుడు) పండుగను ప్రతి మారుమూల గ్రామంలో సైతం పట్టణ ప్రాంతాలలో ఎక్కడ చూసినా వందల సంఖ్యలో విగ్రహాలను చూపర్లు ఆకట్టుకునే విధంగా రకరకాల కళారూపాలతో అద్భుతంగా తీర్చిదిద్దిన గణేష్ విగ్రహాలను ఇప్పటికే కొనుగోలు చేసుకుని ఈనెల 7న వినాయక చవితి సందర్భంగా మండపాలలో గణనాథుని విగ్రహాలను ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు, వనపర్తి , నాగర్ కర్నూల్ గద్వాల, మహబూబ్నగర్, నారాయణపేట, జిల్లాలలో గణేష్ ని విగ్రహాలను ఒక్కొక్కటి పదివేల నుంచి 40 వేల వరకు ఖరీదు చేశారు, వినాయక చవితి వచ్చిందంటే చాలు గ్రామాల్లో పట్టణాలలో వినాయక చవితి చందాల రూపంలో వినాయక చవితి కమిటీ ఆధ్వర్యంలో చందాలు దాతల సహకారాలు తీసుకొని అద్భుతంగా వేల రూపాయల ఖర్చు పెట్టి వినాయకుని పండుగను జరుపుకోవడం విశేషం కొన్నిచోట్ల ఈ పండుగను మూడు రోజులలో పూర్తి చేయగా మరికొన్ని చోట్ల ఐదు రోజులు మరికొన్నిచోట్ల 11 రోజులు వరకు ప్రతినిత్యం ఉదయం సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ రాత్రి వేళలో వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు పాటలు డాన్సులు, ఒంటి కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలను భక్తులను ఎంతగానో ఆకట్టుకునే విధంగా అనేక కార్యక్రమాలను చేపట్టడం ఆనవాతిగా వస్తుంది వినాయక విగ్రహాల దగ్గర పూజ సామాగ్రి తో పాటు 21 రకాల పత్రాలు పూజకు ఉపయోగిస్తారు, నిమజ్జనం రోజు వినాయకుడి దగ్గర చేసిన పూజ సామాగ్రిని ప్రతి ఒక్కటి కూడా ఎక్కడ పొరపాటు జరగకుండా కుంటలు చెరువులు



నదులలో నిమజ్జనం తో పాటు పూజా సామాగ్రిని వదిలిపెట్టి జై గణేష్ మహారాజ్ అనే నినాదాలు ఇవ్వడం జరుగుతుంది, వనపర్తి జిల్లా కేంద్రంలో ఈసారి దాదాపు 170 వినాయకులను ప్రతిష్టిస్తున్నారని ప్రతి ఒక్కరు కూడా వినాయక చవితి పండుగ పూర్తి అయ్యేవరకు శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా ప్రశాంతంగా జరుపుకోవాలని ప్రతి వినాయకుడు మండపం దగ్గర సంబంధిత వినాయక చవితి కమిటీ సభ్యులు పూర్తి బాధ్యత వహించాలని వినాయక గుడి దగ్గర రాత్రి వేళలో కాపలా ఉంటూ ఇలాంటి దొంగతనాలు దోపిడీలు జరగకుండా సంబంధిత వినాయక చవితి కమిటీ సభ్యులకి బాధ్యత ఉంటుందని వనపర్తి టౌన్ ఎస్ఐ జయన్న తెలిపారు, వినాయకుడి దగ్గర లడ్డు తో పాటు ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులకు పూర్తి బాధ్యత కమిటీ సభ్యులు కు ఉంటుందని ఎస్ఐ తెలిపారు, ప్రతి ఒక్కరు మండపాల దగ్గర సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని పండుగ పూర్తయిన తర్వాత అట్టి సిసి కెమెరాలు ఆయా కాలనీలలో ఏర్పాటు చేస్తే భవిష్యత్తులో కూడా ప్రతి ఒక్కరికి రక్షణ కవచంగా ఉంటుందని ఆయన అన్నారు, వినాయక చవితి పండుగను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ఆయన కోరారు,

# వరద ముప్పు ప్రాంతాలకు ప్రభుత్వానిదే బాధ్యత

### వరద పీడిత ప్రాంతాల ప్రజలను ప్రభుత్వం ఆదుకోవాలి

### అఖిల భారత రైతు కూలి సంఘం డిమాండ్



మానుకోట జిల్లా ప్రతినిధి(గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ మండలం వి.ఎస్ లక్ష్మీపురం, ఆజార్య తండా గ్రామాలను సందర్శించింది. భారీ వర్షాలకు మహబూబాబాద్ మండలం వి.ఎస్ లక్ష్మీపురం చెరువు గండిపడటం దాని తీవ్రతతో అజారియా తండా కట్టు తెగిపోవడం వలన పంట పొలాలు గోతులు పడి ఇసుక మేటలు సాగు చేసుకోవటానికి పనికిరాకుండా పోయాయి. నాటుపెట్టిన పొలాలు నీటిలో కొట్టుకుపోయాయి. రోడ్లు కొట్టుకుపోయి రవాణా సౌకర్యం లేకుండా పోయింది. ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మండలం వెంకన్న మాట్లాడుతూ రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాల వలన వందలాది గ్రామాలు జలదిగ్బంధనానికి గురయ్యాయి, వరద బీభత్సం ఊహకు అందనంతగా ఉంది. అనేక గ్రామాలు నీట మునిగాయి, ఇండ్లు కూలిపోయి నిలువ నీడ లేకుండా పోయింది, ప్రాణ నష్టం, పంటల నష్టం, పంట పొలాలు ఇసుకమేటలతో గోతులు ఏర్పడి సాగుకు పనికి రాకుండా పోయాయి. పశువులు, మేకలు, గొర్రెలు, కోళ్ళు మృతి చెందినవి రోడ్లు తెగిపోయి రవాణా సౌకర్యం లేకుండా పోయింది. విద్యుత్ తీగలు తెగి స్తంభాలు విరిగి విద్యుత్ సౌకర్యం లేకుండా పోయింది. నీట మునిగిన గ్రామాల ప్రజలకు కనీస సౌకర్యాలు త్రాగునీరు, తిండి లేక బిక్కుబిక్కుమంటూ సహాయ సహాయ సహకారాల కోసం ఎదురుచూస్తున్నారు. బాధిత గ్రామాలలో ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టాలి. పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి ఆహారం, నీరు, బట్టలు, మందులు తదితర కనీస వసతులు కల్పించాలని, తెగిపోయిన రోడ్లను మరమ్మత్తులు చేయించి రవాణా సౌకర్యాన్ని పునరుద్ధరించాలి, విద్యుత్ సౌకర్యాన్ని పునరుద్ధరించి ఆదుకోవాలి కోవాలి. మరణించిన వారికి 25 లక్షల చొప్పున ఎక్స్గ్రేషియా ఇవ్వాలి. చనిపోయిన పశువులకు 50 వేల నుండి 75 వేల వరకు మేకలు, గొర్రెలు కు 5,000 నుండి 10,000 వరకు నష్టపరిహారం ఇవ్వాలి. ఇండ్లు కోల్పోయిన వారికి ఇండ్లు నిర్మించి ఇవ్వాలి. నష్టపోయిన పంటలకు ఎకరాకు 25 వేల రూపాయలు చొప్పున చెల్లించాలి. నీటి కోతకు గురై ఇసుక మేటలు పెట్టిన, గోతులు పడిన పంట పొలాలు చదును చేసుకోవడానికి ఒక లక్ష రూపాయల సహాయంగా ఇవ్వాలి. నదులు, వాగులు ప్రవహిస్తున్న పరివాహక ప్రాంతాలలో గ్రామాల రక్షణకు కరకట్టలు నిర్మించాలి, తెగిపోయిన కుంటలు, చెరువులను వెంటనే మరమ్మత్తులు చేయించాలి. పంటల బీమా పథకాన్ని అమలు చేసి నష్టపరిహారం అందించాలని, తిరిగి పంటలు సాగు చేసుకోవటానికి విత్తనాలు, ఎరువులు, బ్యాంకుల నుండి రుణ సౌకర్యం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాద్ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ హలావత్ లింగన్న, డివిజన్ నాయకులు సామ పాపయ్య, తెలబోయిన లక్ష్మయ్య, గ్రామస్తులు శ్రీనివాస్ రెడ్డి, వీరబాబు, దల్ సింగ్, మంచా పుల్లయ్య, మల్లయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎన్నికైన మాలోత్ బాలు నాయక్ ను మొక్కతో అభినందించిన

### ప్రకృతి హరిత దీక్ష అధ్యక్షుడు మొక్కల రాజశేఖర్.

భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): పాల్వంచ : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కు చెందిన మాలోత్ బాలు నాయక్ కు ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎన్ని కావడం పట్ల ప్రకృతి హరిత దీక్ష అధ్యక్షుడు మొక్కల రాజశేఖర్ మొక్కతో ఆయనను అభినందించారు. బాలు నాయక్ ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్, మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసాని యందు ప్రస్తుతం పనిచేస్తున్నారు. గతంలో టేకులపల్లి మండలం ఏ హెచ్ ఎస్ గంగారం నందు పనిచేసినప్పుడు 10 వ తరగతిలో ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేసినందుకు భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ రాహుల్.ఐఏఎస్ చేతుల మీదుగా ఈరోజు తేదీ 5 - 9 - 2024న, “టీచర్స్ డే” సందర్భంగా అవార్డు తీసుకుంటున్నందుకు వారికి ప్రకృతి హరిత దీక్ష గౌరవ సభ్యులు ప్రకృతి ప్రేమికుల తరపున శుభాకాంక్షలు తెలుపు తున్నాము, ప్రకృతి హరిత దీక్ష తీసుకొని వందలాది మొక్కలు నాటి ఎందరికో ఆదర్శంగా ఉన్న మీరు భవిష్యత్తులో ఎన్నో ఉత్తమ అవార్డులు తీసుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపిన ప్రకృతి హరిత దీక్ష అధ్యక్షుడు మొక్కల రాజశేఖర్. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సంఘం వెంకట పుల్లయ్య, ప్రపంచ పర్యావరణ సంస్థ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బరిగెల భూపేష్, రాష్ట్ర కార్యదర్శి క్రాంతి నాయుడు, కొత్తగూడెం పట్టణ అధ్యక్షుడు పి. శ్యాం కుమార్, సామర్ల సమ్మయ్య, రాజు,లగడపాటి రమేష్ చంద్, ఉపాధ్యాయుడు దస్తగిరి తదితరులు అభినందనలు తెలియజేశారు.



## మరమ్మతులు వద్దు..నూతన భవనాలకు అంచనాలు సిద్ధం చేయండి

### ఆర్టీసీ కార్మికుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళతా.

### కొత్తగూడెం ఆర్టీసీ బస్టాండును సందర్శించి పరిశీలించిన ఎమ్మెల్యే కూనంనేని.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : ఆర్టీసీ బస్టాండు భవనాలు పూర్తిగా శిథిలావస్థకు చేరిందని, దీన్ని మరమ్మత్తులు చేయడంవల్ల సమస్య పునరావృతం అయ్యోపరిస్థితులు నెలకొటాయని కొత్తగూడెం శానససభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం ఆర్టీసీ బస్టాండును గురువారం అయన సందర్శించారు. శిథిలావస్థకు చేరిన భవన సముదాయంపై ఆందోళన వ్యక్తం చేశారు. అందుతున్న సేవలు, బస్టాండు ఆవరణలో సౌకర్యాలను ప్రయాణికులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ యాభై ఏండ్లక్రితం నిర్మించిన నిర్మాణం కావడంతో పూర్తిగా శిథిలావస్థకు చేరిందని, ప్రమాదాలు జరిగే పరిస్థితులు నెలకొన్నాయని అన్నారు. తాత్కాలిక మరమ్మత్తులతో నిధులు వృధాకావడం మినహా ఎలాంటి ప్రయోజనం ఉండదన్నారు. అక్కడి నుంచే ఆర్టీసీ సీఈ, ఈఈతో ఫోన్లో మాట్లాడి నూతన భవనాల నిర్మాణాన్ని ప్రతిపాదనలు, అంచనాలు సిద్ధం చేసి సమర్పించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వంతో, ఆర్టీసీ ఉన్నతాధికారులతో చర్చించి నూతన భవనాల నిర్మాణంకోసం వత్తిడి తెస్తానని తెలిపారు. బస్టాండు పరిసరాలను శుభ్రంగా ఉంచాలని అధికారులకు సూచించారు. బ్రీత్ ఎనలైజర్ మిషన్ల లోపాలవల్ల సిబ్బంది ఇబ్బందులకు గురి అవుతున్నారని, దీన్ని తక్షణ రద్దు చేయాలనీ, కార్మికులను క్రమబద్దీకరించి, ప్రయాణికుల రద్దీ దృష్ట్యా సర్వీసులను పెంచాలని తదితర అంశాలపై ప్రభుత్వంతో చర్చిస్తానని తెలిపారు. సర్వీసులను పెంచాలని, గతంలో రద్దైన హైదరాబాద్ సర్వీసులను పునరుద్దరించాలని, కొత్తగూడెం డిపోకు మంజూరై ఇతర ప్రాంతాలకు మళ్లించిన లహరి, కొత్త డీలక్స్ బస్సులను, డిప్యూటేషన్ పై పంపిన సిబ్బందిని తిరిగి రప్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎమ్మెల్యే వెంట ఆర్ఏం సరిరాం, డిఎమ్ దేవేందర్ గౌడ్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులు కందుల భాస్కర్, సిపిఐ నాయకులు మాచర్ల శ్రీనివాస్ తదితరులు వున్నారు.

# యూనియన్ కొమురయ్య సేవలు చిరస్మరణీయం

## సింగరేణి కార్మికుడు అనుభవించే ప్రతిహక్కు కొమరయ్య పోరాట ఫలమే. వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు, ఎమ్మెల్యే కూనంనేని. కొత్తగూడెంలో ఘనంగా యూనియన్ కొమరయ్య 28వ వర్ధంతి.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : సింగరేణి కార్మికవర్గానికి కొమురయ్య చేసిన సేవలు చిరస్మరణీయమని, నేడు కార్మికులు అనుభవిస్తున్న ప్రతి హక్కు వెనుక కొమురయ్య పోరాటం, త్యాగం ఉందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ మాజీ ప్రధాన కార్యదర్శి, యూనియన్ వ్యవస్థాపక సభ్యులు, తెలంగాణ సాయుధ పోరాట యోధులు మనుబోతుల కొమురయ్య 28వ వర్ధంతిని ఏఐటియుసి, సిపిఐ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. సింగరేణి ప్రధాన కార్యాలయం, రుద్రంపూర్ ఏరియాలోని కొమురయ్య విగ్రహాలకు తొలుత యూనియన్, పార్టీ ప్రతినిధులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ సింగరేణిలో ఎనిమిది గంటల పనివిధానాన్ని సాధించిన ఘనత కొమురయ్యదేనన్నారు. విచ్చలవిడిగా కొనసాగుతున్న కాంట్రాక్టు విధానాన్ని కొమురయ్య పోరాటాల ఫలితంగానే వెనక్కు పంపించగలిగాడని, ఆనాడు బావుల్లో పనిచేసే మహిళా కార్మికులకు సర్ఫేస్ ఉద్యోగాలు కల్పించడంలో, పది సంవత్సరాలలోపు పిల్లలతో పనిచేయించుకునే విధానాన్ని వ్యతిరేకించిబాల కార్మిక వ్యవస్థకు అనాడే స్వస్థిపలికించాడని కొనియాడారు. రేగే, జాదవ్ కమిటీల ద్వారా, ముజుందాస్, దాస్గుప్తా, రఘునాథ్ రెడ్డి అవార్డుల ద్వారా, పలు జాతీయ వేతన ఒప్పందాలు, సమ్మెపోరాటాల ద్వారా కార్మికులకు ఎన్నో హక్కులు సాధించినపెట్టిన ఘనత కేవలం కొమురయ్యకే దక్కుతుందని పేర్కొన్నారు. నేటి పాలకులు, యాజమాన్యాలు తిరోగమనరీతిలో పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాస్తూ కాంట్రాక్టీకరణ, ప్రైవేటీకరణవైపు పయనిస్తూ కార్మికులను కష్టాల్లోకి నెట్టుతున్నారని, వారి విధానాలకు చరమగీతం పాడటానికి సంఘటితంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు వాసిరెడ్డి సీతారామయ్య, కె.రాజ్ కుమార్, నాయకులు దమ్మలపాటి శేషయ్య, వంగ వెంకట్, జి. వీరస్వామి, జక్కుల గట్టయ్య, సముద్రాల సుధాకర్, కిష్టఫర్, రాము, మాతంగి లింగయ్య, అన్నెం లక్ష్మీనారాయణ, సత్యనారాయణ, ఆనంతలక్ష్మి, హుమాయున్, ఎస్ నాగేశ్వరరావు, కె. రాజేశ్వరరావు, మధు కృష్ణ, సందెబోయిన శ్రీనివాస్, సిపిఐ యువజన సంఘం జిల్లా నాయకులు బరిగెల భూపేష్, కొచ్చర్ల జోసెఫ్, యూనియన్ కొమరయ్య కుటుంబ సభ్యులు మనుబోతుల సత్యనారాయణ, మనుమరాలు సుష్మ, మహిళా సంఘం నాయకులు ఏం అనసూర్య, మహబూబి,కమల్, బొక్క శ్రీకాంత్ ,చంద్రయ్య, సురేందర్, నాగయ్య, రాంశంకర్, సుధీర్, అజయ్, మల్లికార్జున్, ఏం శ్రీను, లక్ష్మయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భారత మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి వేడుకలు

## సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్ సారధి రెడ్డి



మానుకోట జిల్లా ప్రతినిది(గౌతమ్ న్యూస్): సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనది. సర్వేపల్లి రాధాకృష్ణ జీవితం ఆదర్శప్రాయం ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించిన సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్ సారధి రెడ్డి. మహబూబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 36వ వార్డులో గల సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహం దగ్గర గురువారం సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్ సారధి రెడ్డి సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహానికి పూలదండ వేసి అనంతరం మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర గొప్పదని, సర్వేపల్లి రాధాకృష్ణ జీవితం ఈ దేశ ప్రజలందరికీ ఆదర్శప్రాయం అని, ఉపాధ్యాయుడిగా ప్రధమ ఉపరాష్ట్రపతిగా, అనంతరం రాష్ట్రపతిగా పనిచేసిన ఆయన చేసిన సేవలు సమాజానంలో మరువలేము, ఆయన జన్మదినం రోజు టీచర్స్ డే గా జరుపుకోవడం సంతోషకరంగా ఉన్నదని, ఆయన సేవలు మరువలేవని ఆయన బాటలో విద్యార్థిని విద్యార్థులు అందరూ నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గుడి బోయిన గోపి, మాడిశెట్టి సూర్య ప్రకాష్, గుడిబోయిన మాధవ్, రిటైర్డ్ ఉపాధ్యాయుడు వెంకటయ్య, గోవర్ధన్, కళ్లెం వీరారెడ్డి, నరసింహ స్వామి, గుంటి శ్రీధర్, హరి ప్రసాద్, ఇన్ బాలాజీ, విద్యాసాగర్, ఎస్ వెంకటేశ్వర్లు, అశోక్, లక్ష్మి ఉపేందర్, పెరుగు కుమార్, వీరవెల్లి రవి, సరస్వతి, దొనికిని రమేష్, విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా టీచర్స్ డే

టేకులపల్లి (గౌతమ్ న్యూస్): భారత మాజీ రాష్ట్రపతి, ఉపాధ్యాయులు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుకలను సులానగర్ జడ్పీ హైస్కూల్ నందు గురువారం ఘనంగా నిర్వహించారు.ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పాఠశాలలో గురుపూజోత్సవాన్ని నిర్వహించి ఉపాధ్యాయులను సన్మానించారు.ఈ వేడుకల్లో ప్రధానోపాధ్యాయుడు గుర్రం దేవదాస్ ముందుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, విద్యార్థులలోని చీకటిని తొలగించి వెలుగులు వైపు తీసుకొని వెళ్లే వారే ఉపాధ్యాయులని పేర్కొన్నారు. భావితరాలను తీర్చిదిద్దడంలో గురువు పాత్ర అనిర్వచనీయమని కొనియాడారు. అనంతరం ఉపాధ్యాయుల ను సన్మానించారు. తొలుత విద్యార్థులు స్వయం పాలన దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో, పాఠశాల ఉపాధ్యాయులు సిహెచ్ మురళి, సిహెచ్ లక్ష్మయ్య, బాలు, లక్ష్మణ్, కృష్ణకుమారి, దీప, సునీత మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతులకు ఎకరానికి 30 వేలు పరిహారం అందించాలి

## జిల్లాలోని చిన్న గూడూరు, కురవీ, మానుకోట మండలాల్లో క్షేత్ర పర్యటన సేవాలాల్ సేన బృందం



మానుకోట జిల్లా ప్రతినిధి(గౌతమ్ న్యూస్): భారీ వర్షాలకు పంట నష్ట పోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి. ఎకరానికి 30 వేల రూపాయలు నష్ట పరిహారం అందించాలి. సేవాలాల్ సేన క్షేత్ర పర్యటనలో భాగంగా మానుకోట మండలం మల్యాల శివారు చౌక్ల తండా పంచాయితీ పరిధిలో పొలాలను పరిశీలించి



అనంతరం రాష్ట్ర కో కన్వీనర్ వెంకన్న నాయక్ మాట్లాడుతూ పొలాలన్నీ వరదలో కొట్టుకుపోయి రైతులు ఇబ్బందులు పడుతున్నా ఇప్పటివరకు ప్రజా ప్రతినిధులు గానీ ప్రభుత్వ అధికారులు గాని నష్ట పరిహార అంచనా గాని హామీ గాని ఇవ్వకపోవడం బాధాకరం. వెంటనే అధికారులు క్షేత్ర పర్యటన చేసి నష్టాన్ని అంచనావేసి రైతులకి పరిహారం అందేలా చూడాలని అన్నారు. అదేవిధంగా జిల్లాలోని చిన్న గూడూరు, కురవీ, మానుకోట మండలాల్లో క్షేత్ర స్థాయిలో పర్యటన చేశారు. ప్రతి మండలలో, తండా, గ్రామపంచాయతీలో నష్టపోయిన ప్రతి రైతుకు 30 వేల పరిహారం అందేవిధంగా



ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకోవాలి. ఈ కార్యక్రమంలో జాతీయ నాయకులు మోతిలాల్ నాయక్, రాష్ట్ర నాయకులు మాలోత్ సురేష్ నాయక్, జిల్లా అధ్యక్షులు గుగులోత్ నందులాల్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి బాదావత్ రాంబాబు నాయక్, జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జి బోడ సుమన్ నాయక్ పాల్గొన్నారు.

# వట్టేరు వాగు వరద నీరు ఉధృతి ఏజెన్సీ ప్రాంతం విలవిలా

## పోలీస్ శాఖ వారి సహాయం మరువలేనిది




మానుకోట జిల్లా ప్రతినిధి(గౌతమ్ న్యూస్): మానుకోట జిల్లా బయ్యారం మండలం మొట్లతిమ్మాపురం గ్రామానికి ఇతర గ్రామాలకు రాకపోకలకు అంతరాయం. మొట్లతిమ్మాపురం గ్రామానికి పోలిసు శాఖ నుండి నిత్యావసర సరుకులు పంపిణీ. గత వారం రోజులుగా బంగాళఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో మండలంలోని మొట్లతిమ్మాపురం గ్రామానికి వెళ్లే రహదారిపై వట్టేరు వాగు గత ఐదురోజుల గా ఉధృతంగా ప్రవహించడంతో గ్రామ ప్రజలు మండలానికి, ఇతర గ్రామాలకు రాక పోకలు నిలిచి పోయాయి. దీనితో ఆ గ్రామంలో ప్రజలు స్థానికులు నిత్యావసర సరుకులు తీసుక పోవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం జిల్లా ఎస్పి రాంనాథ్ కేకన్ తెలుసుకొని వారి ఆదేశాల మేరకు మహబూబాబాద్ డిఎస్పి తిరుపతి రావు గురువారం నిత్యావసర సరుకులను కూరగాయలు ట్రాక్టర్ పై వాగు నుండి తీసుక వెళ్లి, సిఐ రవికుమార్, డిఎస్పి, జేసిబి వాహనం ద్వారా వాగును దాటి, మొట్ల తిమ్మాపురం గ్రామ ప్రజలకు సరుకులు పంపిణీ చేశారు. దీనితో పోలీసుల సేవలను గ్రామ ప్రజలు, స్థానికులు కొనియాడారు. ఈ కార్య క్రమంలో ఎస్.ఐ తిరుపతి, ఇతర పోలీసు సిబ్బంది, అనిల్, సతీష్, రజిని, తదితరులు పాల్గొన్నారు.

# కొల్లాపూర్ నియోజక వర్గంలో అణచివేతకు గురైన బీసీ నాయకులు!!

## 45 సార్లు దొరలు మూడుసార్లు రెడ్ల పరిపాలన!! రెండుసార్లు బీసీ నాయకుడు!! జనాభాలో ముందంజ రాజకీయాల్లో వెనుకంజ!!




నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): రాష్ట్ర రాజకీయాల్లో అతి ప్రధానంగా చెప్పుకోగల నియోజకవర్గం కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని నాగర్ కర్నూల్ పార్లమెంట్ పరిధిలో ఈ నియోజకవర్గంలో ఉంది, మొత్తం ఉమ్మడి జిల్లాలో 14 అసెంబ్లీ నియోజకవర్గాలు రెండు పార్లమెంటు నియోజకవర్గం ఉన్నాయి, మిగతా నియోజకవర్గాల కంటే కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం రాజకీయాలకు ఒక ప్రత్యేకత నెలకొన్నది, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నాటి నుంచి నేటి వరకు కొల్లాపూర్




అసెంబ్లీ నియోజకవర్గంలో శాసనసభ్యులుగా 45 సంవత్సరాలు దొరల రాజ్యం మూడుసార్లు రెడ్ల రాజ్యం కొనసాగింది కేవలం రెండుసార్లు మాత్రమే బిసి శాసనసభ్యులు గా కే రంగదాసు గెలుపొందారు, జనాభా విషయానికొస్తే కొల్లాపూర్ నియోజక వర్గంలో అత్యధికంగా ముదిరాజులు, యాదవులు, గౌడ కులానికి చెందిన కులస్తులు అధిక సంఖ్యలో ఉన్నారు, మొత్తం జనాభాలో దాదాపు బీసీ జనాభా 60% వరకు బీసీలు ఈ నియోజకవర్గంలో ఉన్నారు, కానీ రాజకీయంగా మాత్రం రాణించలేక పోయారు, 1952 నుండి ఇప్పటివరకు జరిగిన ఎన్నికల్లో దొరలు రెడ్లకు పెట్టని పేరుగా ఈ నియోజకవర్గ విరాజిల్లింది, 1952 నుండి ఇప్పటివరకు 12 సార్లు అసెంబ్లీ ఎన్నికలు జరగగా అందులో ఏడుసార్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు శాసనసభ్యులు గెలుపొందారు, మూడుసార్లు ఇండిపెండెంట్ అభ్యర్థులు ఒకసారి టిడిపి అభ్యర్థి ఒకసారి సిపిఐ అభ్యర్థులు గెలుపొందారు, 1952 సంవత్సరంలో జరిగిన ఎన్నికల్లో ఎమ్మెల్యేగా అనంత రామచంద్రారెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందారు, తిరిగి 1957 సంవత్సరంలో జరిగిన ఎన్నికల్లో మందుగుగుల నరసింహారావు గెలుపొందారు, ఆ తర్వాత 1962లో బీసీ నాయకుడు



కే రంగదాసు కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు, 1967లో జరిగిన ఎన్నికల్లో బి నరసింహారెడ్డి స్వతంత్ర అభ్యర్థిగా అభ్యర్థిగా గెలుపొందారు, అదేవిధంగా 1972లో జరిగిన ఎన్నికల్లో రెండోసారి బీసీ నాయకుడు కే రంగదాసు ఎమ్మెల్యేగా గెలుపొందారు, తిరిగి 1978 ఎన్నికల్లో కొత్త వెంకటేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ నుంచి వరుసగా మూడుసార్లు ఎమ్మెల్యే గా గెలుపొందారు,తిరిగి రెండోసారి 1983లో మళ్లీ గెలిచారు, తిరిగి మూడోసారి 1978 ఎన్నికల్లో కొత్త వెంకటేశ్వరావు మూడోసారి గెలుపొంది రికార్డ్ సృష్టించారు, ఆ తర్వాత 1989లో జరిగిన ఎన్నికల్లో కే రామచంద్రరావు కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు, 1994 సంవత్సరంలో కొల్లాపూర్ ఎమ్మెల్యేగా మళ్లీ వెలమ సామాజిక వర్గానికి చెందిన కటికనేని మధుసూదన్ రావు టిడిపి నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు, ఆ తర్వాత 1999 ఎన్నికల్లో జూపల్లి కృష్ణారావు ఎమ్మెల్యేగా గెలుపొంది వరుసగా 2004లో, 2009, 2012 ఎన్నికల్లో జూపల్లి కృష్ణారావు విజయం సాధించారు తిరిగి 2014 ఎన్నికల్లో జూపల్లి కృష్ణారావు మళ్లీ గెలుపొందారు, 2018 సంవత్సరంలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి బీరం హర్షవర్ధన్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందారు, ఆ తర్వాత ఇటీవల 2023 సంవత్సరంలో జరిగిన ఎన్నికల్లో మళ్లీ జూపల్లి కృష్ణారావు కొల్లాపూర్ ఎమ్మెల్యేగా గెలుపొంది రాష్ట్ర మంత్రిగా పనిచేస్తున్నారు, ఈ విధంగా కొల్లాపూర్ నియోజక వర్గంలో బీసీల జనాభా తో పాటు ఎస్సీ ఎస్టీ సామాజిక వర్గాల చెందిన ప్రజలు అత్యధికంగా ఉన్నారు కానీ కేవలం జనాభా లెక్కల్లో మాత్రం బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ప్రజలు ముందంజలో ఉన్నప్పటికీ రాజకీయంగా మాత్రం వెనకబడిపోయారని చెప్పవచ్చు అణచివేతకు గురవుతున్న బీసీ నాయకులను రాజకీయంగా ఎదగకుండాపరోక్షంగా రాజకీయ హత్యలు చేపిస్తూ నియోజకవర్గంలో ఇప్పటివరకు బీసీ నాయకులను హతమార్చిన సంఘటనలు కూడా ఉన్నాయి, హత్యలు రాజకీయాలు అయినప్పటికీ చరిత్రలో కల్పించకుండా రూపుమాపి వ్యక్తిగత హత్యలుగా చిత్రీకరించారు, కొల్లాపూర్ నియోజక వర్గంలో తెలుగుదేశం పార్టీలో అప్పట్లో అంచలంచెలుగా రాజకీయంగా ఎదుగుతున్న బీసీ నాయకుడు పి గౌతం గౌడును మావోయిస్టులు కాల్చి చంపారు, ఆ తర్వాత రంగదాసు, సింగోటం రామన్న తో పాటు ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన జామ్ మద్దిలేటి, హత్య చేయించినట్లు ఇప్పటికీ ఆరోపణలు వస్తున్నాయి, నియోజకవర్గంలో ప్రధానంగా శాసనసభ్యుడుగా బీసీ సామాజిక వర్గానికి చెందిన నాయకులు ఇప్పటివరకు ఎదగలేక పోయారు, కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం లో గత 30 సంవత్సరాల నుంచి తెలుగుదేశం పార్టీలో క్రియాశీలకంగా అంచెలంచెలుగా ఎదుగుతూ ప్రజా డాక్టర్ గా కొల్లాపూర్ వనపర్తి ప్రాంతాలలో నాణ్యమైన వైద్య సేవలు పేద ప్రజలకు సేవలు చేస్తున్న డాక్టర్ పగిడాల శ్రీనివాసరెడ్డి ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరినప్పటికీ బీసీ నాయకుడు పగిడాల శ్రీనివాసరెడ్డి ని కూడా రాజకీయంగా ఎదగకుండా అలసివేతకు గురి చేస్తున్నారని నియోజకవర్గం లోనీ వివిధ గ్రామాలలో ప్రజలు చర్చించు కుంటున్నారు,ప్రభుత్వం ఏర్పడి దాదాపు సంవత్సర కాలం అవుతున్నప్పుడు బీసీ నాయకులను గుర్తించడంలో అగ్రవర్ణాలకు చెందిన దొరలు ,రెడ్లు చిన్నచూపు చూస్తున్నారని ఎన్నికల అప్పుడు అవసరాల కోసం బీసీల జపం చేసి బిసి ఓట్లతో గద్దెకెక్కిన అగ్రవర్ణాల నాయకులు ఎన్నికల తర్వాత బీసీ నాయకులను ఎరుగకుండా అణచివేతకు గురి చేస్తున్నారని విమర్శలు వస్తున్నాయి, రాజకీయంగా వైద్య పరంగా ఎంతో అనుభవం కలిగిన శ్రీనివాసరెడ్డి కొల్లాపూర్ నియోజక వర్గంలో బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్నారు, ఆయనకంటూ ఒక ప్రత్యేకత నియోజకవర్గం ప్రజల నుంచి ఆధారభిమానాలు పుష్కలంగా ఉన్నాయి, అలాంటి నాయకునికి కాంగ్రెస్ ప్రభుత్వం సముచిత స్థానం కల్పించాలని నియోజకవర్గంలోని బీసీలు డిమాండ్ చేస్తున్నారు, రాబోయే ఎన్నికల్లో కొల్లాపూర్ నియోజక వర్గంలో బీసీ నాయకత్వం పూర్తిస్థాయిలో బలపడి 2029 లో బిసి ఎమ్మెల్యేను గెలిపించు కోవడానికి ఇప్పటికే పెద్దకొత్తపల్లి,, కోడేరు, వీపనగండ్ల, పానగల్, చిన్నంబాయి, పెంట్లవెల్లి మండలంలోని మండల స్థాయి బీసీ నాయకులు వచ్చే ఎన్నికల నాటికి కొల్లాపూర్ లో బీసీ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారు, ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల పట్ల చిన్నచూపు చూడకుండా సంబంధిత మంత్రులు స్పందించి గౌరవప్రమైన కార్పొరేషన్ పదవులు ఇవ్వాలని డిమాండ్లు బలంగా వినిపిస్తున్నాయి,,

# రోటరీ క్లబ్ మహబూబా ఆధ్వర్యంలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం




## ఉత్తమ సేవలు అందించిన 17 మంది ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను సన్మానం

మానుకోట జిల్లా ప్రతినిధి(గౌతమ్ న్యూస్): (సెప్టెంబర్ 05) జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంను పురస్కరించుకొని రోటరీ క్లబ్ మహబూబాబాద్ ఆధ్వర్యంలో స్థానిక నలంద డిగ్రీ కళాశాలలో గురువారం ఉత్తమ సేవలు అందించిన 17 మంది ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను సన్మానించడం జరిగింది. రోటరీ క్లబ్ అధ్యక్షులు గూడూరు నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించబడిన ఈ కార్యక్రమంలో ఉప్పల నవత నవత ఎస్జిటీ, ఎంపీపీస్ గాంధీపురం, పూజారి వీరయ్య పీజీహెచ్ఎమ్, జెడ్పిహెచ్ఎస్ ఈదులపూసపెల్లి ,వై.కృష్ణ ప్రసాద్ ప్రిన్సిపాల్ నలంద డిగ్రీ కాలేజ్, మధుగిరి సదయ్య ఎస్ఏ, జెడ్పిహెచ్ఎస్ కేసముద్రం (ఎస్టీ), చల్ల వెంకటేశం వికాస్ డిగ్రీ కళాశాల ,చొప్పరి శ్రీనివాస్ జెఏల్,జిజేసీ (జి) మహబూబాబాద్, దైద వెంకటేశ్వర్లు ఎస్ఏ, జెడ్పిహెచ్ఎస్ కురవి, బండ ముత్తయ్య డీఎల్, నలంద డిగ్రీ కాలేజ్ తుమ్మ సతీష్ పీజీటీ ,టీజీఎమ్ఎస్ మహబూబాబాద్ ,సింగం సుధాకర్ ఎల్ఎఫ్ఎల్హెచ్ఎమ్ ,, ఎంపీపీస్ పెద్ద తండా ,మేకల రమేష్ పీజీటీ , టీజీఎమ్ఎస్ మహబూబాబాద్, బొమ్మెర కృష్ణమూర్తి ఎస్జిటీ ,ఎంపీ యూపిఎస్ బ్రాహ్మణపల్లి, పరికి శంకర్ ఎస్జిటీ, ఎంపీపీస్ హనుమంతుని గూడెం, తుమ్మ రవి టీజీటీ , టీజీఎమ్ఎస్ మహబూబాబాద్ ,కోడి రెక్క మనోజ్ కుమార్ పీజీటీ, టీజీ.ఎమ్స్ మహబూబాబాద్, బందెల బాలరాజు ఎస్జిటీ, ఎంపీపీస్ బాల్య తండా ను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రోటరీ జిల్లా బాధ్యులు డాక్టర్ డోలి సత్యనారాయణ, పొక్కుల సదానందం, సీనియర్ సభ్యులు కొడాలి నాగేందర్, బొల్లం శ్రీనివాస్, దూది కట్ల సత్యం, వల్లాల రమేష్, సాదు మహిపాల్ రెడ్డి, జంగాల నరసింహారావు, జంగాల మంగపతి రావు, నలంద డిగ్రీ కళాశాల సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఐఎన్టీయూసి టౌన్ అధ్యక్షులు గా మాందాటి శ్రీనివాస్







మానుకోట జిల్లా ప్రతినిది(గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ పట్టణ కేంద్రం, మానుకోట అర్బన్ ఐఎన్టీయూసి టౌన్ అధ్యక్షులు గా మాందాటి శ్రీనివాస్. గత కొద్ది కాలంగా కాంగ్రెస్ పార్టీలో చురుకైన పాత్ర పోషిస్తూ శ్రామిక సంఘాల పైన అవగాహన ఉన్నటువంటి వ్యక్తిని ఐఎన్టీయూసి జిల్లా అధ్యక్షులు రామ్ శెట్టి వీరేందర్ ఐఎన్టీయూసి మహబూబాబాద్ టౌన్ అధ్యక్షులుగా మందాటి శ్రీనివస్ నియమిస్తూ నియకమక పత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మాందటి శ్రీను మాట్లాడుతూ నా మీద విశ్వాసంతో నన్ను నియమించిన ఐఎన్టీయూసి జిల్లా అధ్యక్షులు రాంశెట్టి వీరేందర్. నా నియామకానికి సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారు వెంనరేందరరెడ్డి, ఎంపీ పోరిక బలరాం నాయక్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్, మానుకోట అర్బన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఘణపురపు అంజన్న కి ప్రత్యేక ధన్యవాదములు తెలియచేస్తూ, నా పైన విశ్వాసం ఉంచి ఇచ్చిన ఈ యొక్క పదవి 100% కష్టపడి పనిచేస్తానని చెప్పడం జరిగింది.

## శివంపేట ఎమ్మార్వో కమలాద్రిని మర్యాదపూర్వక కలిసిన

### రైతు రక్షణ సమితి మెదక్ జిల్లా గౌరవ అధ్యక్షులు అక్కమొల్ల మైసయ్య యాదవ్



నర్సాపూర్ (గౌతమ్ న్యూస్): తెలంగాణ రైతు రక్షణ సమితి మెదక్ జిల్లా గౌరవ అధ్యక్షులు అక్క మొల్ల మైసయ్య యాదవ్ ఆధ్వర్యంలో శివంపేట్ మండల్ నూతనంగా ఎమ్మార్వో గారు గారిని రైతు సంఘ నాయకుల ఆధ్వర్యంలో కమలాద్రి గారిని పూర్వకంగా శాలువాతో సన్మానించడం శివంపేట మండలంలో అన్ని గ్రామాల్లో రైతుల సమస్యలు ఏమున్నా పరిష్కరించగలరు ఎమ్మార్వో గారిని కోరడం జరిగింది దానికి సానుకూలంగా రైతుల సమస్యలు ఏవి నా దృష్టికి వచ్చిన పరిష్కారం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు ఎం చంద్రశేఖర్ ఎన్ అంజా గౌడ్ బి రమేష్ యాదవ్ కె లక్ష్మణ్ నాయక్ ధర్మానాయక్

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన ప్రముఖ సంఘ సేవకులు

### తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా



నర్సాపూర్ (గౌతమ్ న్యూస్): శివంపేట్ మండల్ చండి గ్రామంలో మరణించిన శివన్న గారి భూపాల్ కుటుంబానికి అడిగిన వెంటనే కాదనకుండా "ప్రముఖ సంఘ సేవకుడు" తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా వారి సొంత నిధుల నుండి 5000 వేల రూపాయలు ఆర్థిక సాయంతో పాటు ఒక నెలకు సరిపడా నిత్యావసర సరుకులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో చండి టిఆర్ఎస్ కార్యకర్తలు ప్రవీణ్ గౌడ్, నవీన్ కుమార్ , మల్లారెడ్డి , ఆంజనేయులు గౌడ్ , ఎల్లేష్ , ఎల్లేష్ , మహేష్, తదితరులు పాల్గొన్నారు

## మొట్లతిమ్మాపురం గ్రామానికి పోలిసు శాఖ నుండి నిత్యావసర సరుకులు పంపిణీ





బయ్యారం (గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా,బయ్యారం, గత వారం రోజులుగా బంగాళఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో మండలంలోని మొట్లతిమ్మాపురం గ్రామానికి వెళ్లే రహదారిపై వట్టేరు వాగు గత ఐదురోజుల గా ఉధృతంగా ప్రవహించడంతో గ్రామ ప్రజలు మండలానికి .ఇతర గ్రామాలకు రాక పోకలు నిలిచి పోయాయి.దీనితో ఆ గ్రామంలో ప్రజలు స్థానికులు నిత్యావసర సరుకులు తీసుక పోవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం జిల్లా ఎస్పి రాంనాథ్ కేకన్ తెలుసుకొని వారి ఆదేశాల మేరకు మహబూబాబాద్ డిఎస్పి తిరుపతి రావు గురువారం నిత్యావసర సరుకుల ను





కూరగాయలు ట్రాక్టర్ పై వాగు నుండి తీసుక వెళ్లి , సిఐ రవికుమార్ ,డిఎస్పి , జేసిబి వాహనం ద్వారా వాగును దాటి ,మొట్ల తిమ్మాపురం గ్రామ ప్రజలకు సరుకులు పంపిణీ చేశారు. దీనితో పోలీసు ల సేవలను గ్రామ ప్రజలు ,స్థానికులు కొనియాడారుఈ కార్య క్రమంలో ఎస్ ఐ తిరుపతి ,ఇతర పోలీసు సిబ్బంది ,అనిల్ ,సతీష్ ,రజిని. తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం కలెక్టరేట్లో ఘనంగా టీచర్స్ డే వేడుకలు

### ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటీల్, ఎమ్మెల్యే కూనంనేని.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, విద్యాశాఖ అధికారి ఎం. వెంకటేశ్వరా చారి ఆధ్వర్యంలో కొత్తగూడెం శాసనసభ్యులు సాంబశివరావు అధ్యక్షతన గురుపూజోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ ప్రాథమిక స్థాయి నుండి కళాశాల స్థాయి వరకు తనకు గురువులుగా ఉన్న వారందరినీ పేరుపేరునా స్మరించుకుంటూ ఉపాధ్యాయుడు జాతీయ నిర్మాతలని అన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలుపుతూనే ఎంపిక కాని వారందరినీ తనలాగే విద్యార్థులందరూ జ్ఞాపకం పెట్టుకుంటారని వారు కూడా ఉత్తమ ఉపాధ్యాయులేనని అన్నారు. సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరి నుండి ఏదో ఒకటి నేర్చుకుంటామని వారు కూడా గురువులతో సమానమేనని ఉద్ఘాటించారు. నిత్యజీవితంలో ప్రతి విషయంలోనూ గురువులు ఉంటారని, ఏదో ఒక సరికొత్త విషయాన్ని నేర్చుకుంటూ తరగతి గదిలో విశిష్ట బోధన చేయాలని విద్యార్థుల హృదయాలలో గురువు యొక్క స్థానాన్ని పదిల పరుచుకోవాలన్నారు. తమ తల్లిదండ్రులు తనకు మొదటి గురువులను ఈ సందర్భంగా గౌరవ జిల్లా కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమ అధ్యక్షులు కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు తన విజయాన్ని కోరుకున్నారని ఉపాధ్యాయులు అంటే తనకు ఎనలేని గౌరవమని అన్నారు. గురువులకు ఈ సమాజంలో ప్రత్యేక స్థానం ఉన్నదన్నారు. గతంలో గురువులు, విద్యార్థి బడికి రాని సందర్భంలో ఇంటికి వెళ్లి పట్టుకొచ్చే పరిస్థితుల నుండి ప్రస్తుతం విద్యార్థులను మందలించలేని స్థాయికి విద్యావ్యవస్థ మారిందని తెలియజేశారు. గురువులు ఇతర వ్యాపకాలు చేయకుండా అంకితభావంతో పనిచేయాలని సూచించారు. గురువులు సమాజసేవకులుగా ఉండి విద్యార్థుల క్రమశిక్షణలో పాఠశాల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తూ ప్రగతి సాధించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు గారు అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) వేణుగోపాల్ గారు అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీ విద్యాచందన గారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎం వెంకటేశ్వర చారి మాట్లాడుతూ విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అనేక కార్యక్రమాల నివేదికను సమర్పించారు. గడిచిన 2022, 2023 మరియు 2024 విద్యా సంవత్సరంలలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక ఆయిన 100 మంది ఉపాధ్యాయులకు సన్మానం, ప్రశంసా పత్రం అందిస్తున్నట్లు తెలిపారు. వీరితోపాటు గత రెండు సంవత్సరాలలో రాష్ట్రస్థాయిలో ఎంపికైన ఉపాధ్యాయులను సన్మానించినట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ ఎన్ సతీష్ కుమార్ జిల్లా విద్యాశాఖ అకాడమీక్ మానిటరింగ్ అధికారి నాగరాజశేఖర్ జిల్లా సమ్మిళిత విద్య కోఆర్డినేటర్ షేక్ సైదులు జిల్లా బాలిక అభివృద్ధి అధికారి జే అన్నామణి ఏ సి జి ఈ మాధవరావు గారు, మీడియా ఇంచార్జి దస్తగిరి జిల్లాలోని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మండల విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సన్మాన గ్రహీతలు పాల్గొన్నారు. కార్యక్రమ ప్రారంభంలో దుర్గసాయి నృత్యనికేతన్, అభినయ నృత్య నాట్యాలయం, కేజీబీవి పాల్వంచ విద్యార్థినులచే నృత్య కళ రూపాలు, నిర్వహించారు అవి చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. వారికి కలెక్టర్ గారి చేతుల మీదుగా మెమొంటోలు అందజేసి సత్కరించారు.

# రాజశేఖర్ రావు కు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు!!

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): హైదరాబాదు లోని రవీంద్ర భారతిలో గురువారం సెప్టెంబర్ 5వ తేదీ టీచర్స్ డే సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా రాష్ట్రస్థాయిలో ఉత్తమ గురువుగా అవార్డు అందుకున్నారు, నాగర్ కర్నూల్ జిల్లా సైన్స్ అధికారి హెడ్మాస్టర్ తలుపునూరు రాజశేఖర్ రావు





అందుకున్నారు నిరంతరం విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారు. ఇప్పటివరకు మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో మరియు అంతర్ రాష్ట్ర స్థాయిలో కూడా సైన్స్ విభాగంలో పలు అవార్డులు అందుకొని ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఆయన నిరూపించుకున్నారు,విద్యా రంగంలో ముఖ్యంగా సైన్స్ విభాగంలో ఎనలేని కృషి చేస్తూ విజయాలు సాధిస్తున్న రాజశేఖర్ రావు అభినందనీయులు. పెద్ద పెద్ద సమస్యలకు చిన్నచిన్న ఉపాయాలతో పరిష్కారం చూపే ఇన్నోవేషన్స్ స్వయంగా చేయడంతో పాటు విద్యార్థుల చే కూడా కొత్త పరిష్కార మార్గాలు కనుగొన్నారు. గత సంవత్సరం పర్యావరణ పరిరక్షణ, అటవీ భూములలో పచ్చదనాన్ని పెంచడం కోసం సీడ్ బాల్స్ (విత్తనబంతులను) విద్యార్థులచే రూపొందించి రాష్ట్ర ప్రభుత్వ అధికారులకు అందించారు. నాట్లు వేసే




కూలీలకు గ్లవ్స్ చేతి తొడుగులు ఉపయోగించడం వల్ల అనారోగ్యం పాలు కాకుండా ఉంటుందని స్వయంగా రైతుల పంట పొలాల వద్దకు వెళ్లి చేతి తొడుగులు అందించారాయన. హెల్మెట్ రూపంలో మానవుని మెదడుకు సంబంధించిన వివిధ భాగాలను విశ్లేషిస్తూ పలు ప్రదర్శనలు ఇచ్చారు. విద్యార్థులతో కూడా ప్రదర్శనలు ఇప్పించారు.ప్రతి సంవత్సరం వివిధ విభాగాల్లో పొందుతున్న అవార్డులు అలవోకగా రాలేదు అందుకు నా చిత్తశుద్ధి కృషి ఇంకా సైన్స్ పట్ల ఆయనకున్న మమకారంతో చిన్న వయసు నుంచి పట్టు సాధించి ఈ స్థాయికి ఆయన చేరుకున్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా విద్యావేత్తలు అధికారులు నాయకుల అభినందనలు వెల్లువెత్తాయి, ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కేశవరావు, ఎమ్మెల్సీలు ప్రొఫెసర్ కోదండరాం, ఏవీ రెడ్డి, శృతి, ఓజ దేవసేన ఐఏఎస్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా రాష్ట్రంలోని ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించి ప్రశంసా పత్రం తో పాటు పదివేల రూపాయలను నగదు బహుమతిగా అందించారు,

## రుద్రంపూర్ రామాలయం కాంప్లెక్స్ ఎదురుగా బస్ షెల్టర్ ను ప్రారంభించిన

### కొత్తగూడెం ఏరియా సింగరేణి జిఎం ఎం షాలెం రాజు.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్ రామాలయం కాంప్లెక్స్ ఎదురుగా అమరవీరుల స్తూపం ప్రక్కన నిర్మించిన బస్సు షెల్టర్ ను ప్రారంభించిన కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు. కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు కొత్తగూడెం ఏరియాలోని జే.వి.ఆర్.ఓ.సి మరియు కిష్టారం ఓసి లలో పనిచేయుచున్న కార్మికులు రుద్రంపూర్, గౌతంపూర్ నుండి డైలీ అప్ అండ్ డౌన్ రోడ్డు మార్గం ద్వారా బస్సులలో ప్రయాణం చేస్తున్నారు. వారి అవసర నిమిత్తము ఎండాకాలంలో కానీ వర్షాకాలంలో కానీ ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉండే విధంగా 03 (మూడు) లక్షల వ్యయంతో నిర్మించిన బస్సు షెల్టర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జి.ఎం గారు మాట్లాడుతూ రుద్రంపూర్ మరియు గౌతంపూర్ నందు నివాసం ఉంటూ రోడ్డు మార్గం ద్వారా బస్సుల యందు డైలీ అప్ అండ్ డౌన్ చేస్తున్న కార్మికుల నిమిత్తం ఈ బస్సు షెల్టర్ ను నిర్మించడం జరిగిందన్నారు. అలాగే ఈ యొక్క నిర్మాణం త్వరితగతిన పూర్తిచేసిన సివిల్ ఎజిఎం (సివిల్) సిహెచ్. రామకృష్ణ మరియు వారి బృందాన్ని అభినందించడం జరిగింది. ఉద్యోగులు డైలీ అప్ అండ్ డౌన్ చేస్తున్నప్పుడు వర్షాకాలం మరియు ఎండాకాలంలలో వారు బస్ వచ్చేవరకు ఉండుటకు ఎటువంటి షెల్టర్ లేనందున ఉద్యోగస్తులు ఇబ్బందులు పడుతున్నారని యూనియన్స్ ద్వారా తెలిసిన వెంటనే జిఎం గారు సివిల్ అధికారులను రుద్రంపూర్ నందు బస్సు షెల్టర్ నిర్మించుటకు అనువైన స్థలమును గుర్తించి బస్సు షెల్టర్ ను నిర్మించవలసిందిగా ఆదేశించడం జరిగిందని అందుకు అనుగుణంగా సివిల్ అధికారులు రుద్రంపూర్ రామాలయం కాంప్లెక్స్ ఎదురుగా అమరవీరుల స్థూపం ప్రక్కన ఉన్న ఈ స్థలమునందు గుర్తించి త్వరితగతిన షెడ్ నిర్మాణమును పూర్తి చేయడం జరిగిందని అన్నారు. అలాగే సింగరేణి నందు కొత్తగూడెం ఏరియా అత్యధికంగా బొగ్గు ఉత్పత్తి చేస్తుందన్నారు. ఉద్యోగులందరూ జీరో యాక్సిడెంట్ తో మరియు రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి, రవాణా చేసి మనకు నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవాలని ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జిఎం గారితో పాటు కొత్తగూడెం ఏరియా ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జె. గట్టయ్య, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, కొత్తగూడెం ఏరియా అధికారుల సంఘం జనరల్ సెక్రటరీ ఏ.ఉపేంద్ర బాబు, ఎస్ ఓ టు జి ఎం జీవి కోటిరెడ్డి, డీజిఎం (పర్సనల్) బి శివ కేశవరావు, ఎజిఎం (ఈ-ఎం) వి.దుర్గాప్రసాద్, ఎజిఎం(ఫైనాన్స్) కే. హన సుమలత, అధికారులు ఎన్.యోహాన్, ఎస్ సదానందం, టి.సత్యనారాయణ, బి.మాధవ్, మదన్ మోహన్, ఎం. శ్రావణ్ కుమార్, ఎం. మురళి, జి. సంఘమిత్ర, హరీష్, వి.శ్రీనివాసరావు, కే.శేషశ్రీ మరియు ఇతర అధికారులు, సిబ్బంది, బస్సు నందు ప్రయాణం చేస్తున్న ఉద్యోగస్తులు, కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో వరద బాదితులలకు చేతన ఫౌండేషన్ చేయూత

### నిత్యావసర సరుకులు పంపిణీ.

బయ్యారం,(గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలోని చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలో పలు డివిజన్లో వరద బాధితులకు కూరగాయలు నిత్యవసర వస్తువులు పంపిణీ చేసినట్లు చేతన ఫౌండేషన్ వ్యవస్థాపకులు వెనిగళ్ళ రవికుమార్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా బంగాళాఖాతంలో ఏర్పడిన





అల్పపీడనంతో వాగులు వంకలు ఉధృతంగా ప్రవహించి లోతట్టు ప్రాంతాలు జలమయం కావడంతో అనేక కుటుంబాలు నిరాశ్రయులు కావడంతో వారికి ఆపన్న హస్థం అందించి పలువురు మన్నలను పొందారు. ఖమ్మం నగరంలోని 16 ,30 ,35 డివిజన్లోని పలువురు వరద లో చిక్కుకొని నిరాశ్రయులైన 1000 మంది కుటుంబాలకు గత నాలుగు రోజులు తమ సేవల ద్వారా సహాయం అందజేసినట్లు తెలిపారు .గత మూడు రోజులుగా చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొదటి రోజు 100 కుటుంబాలకు పులిహోర ప్యాకెట్లు, రెండవ రోజు 400 మందికి నిత్యావసర సరుకులు పంపిణీ చేసినట్లు తెలిపారు.జిల్లా వ్యవసాయ, సహకార, జౌళి శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు పిలుపుమేరకు చేతన ఫౌండేషన్ వ్యవస్థాపకుడు వెనిగళ్ల రవికుమార్ ,ఇతర సేవ సిబ్బంది ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. వరద బాధితుల కోసం ఇంకా కొన్ని రోజులు మా సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వరద బాధితులకు ఆపన్న హస్తం అందించిన చేతన ఫౌండేషన్, సిబ్బందిని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వారి సేవలను అభినందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు దొడ్డ సీతారామయ్య ముద్దినేని సురేష్ దొడ్డపునేని కృష్ణారావు చంద్రకాని నవీన్ తదితరులు పాల్గొన్నట్లు తెలిపారు.

# ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దగ్ధం



నల్లబెల్లి (గౌతమ్ న్యూస్): మండలంలోని గోవిందాపూర్ గ్రామంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి దిష్టిబొమ్మను స్థానికులు రైతులు దహనం చేశారు అనంతరం రైతులు మాట్లాడుతూ రంగాయ చెరువు డిజైనింగ్ పేరుతో రిజర్వాయర్ ప్రతిపాదన ఆలోచనను ఎమ్మెల్యే దొంతి విరమించుకోవాలన్నారు తాము పూర్వకాలం నుంచి భూముల్లో పంటలు పండించుకుంటున్నామని స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకున్నామన్నారు రిజర్వాయర్ పేరుతో తాము కాలి చేసి వెళ్లాలంటే ఎలా అని వారు ప్రశ్నించారు చావడానికైనా సిద్ధమే కానీ భూములు వదులుకోం అని తేల్చి చెప్పారు రిజర్వాయర్ ప్రతిపాదన లేదని చెప్పే వరకు తాము పోరాటం చేస్తూనే ఉంటామని వారు హెచ్చరించారు. రంగాయ చెరువు రీ డిజైనింగ్ చేసి ఒక టీఎంసీ రిజర్వాయర్ గా చేయడానికి నిధులు మంజూరు చేయాలని తాను ప్రతిపాదించలేదని నర్సంపేట ఎమ్మెల్యే దొంతిమాధవరెడ్డి అన్నారు మండలంలోని రుద్రగూడెంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సాగునీటి సమీక్ష లో తాను మాట్లాడిన మాటలను టిఆర్ఎస్ నాయకులు వక్రీకరించడం సరికాదన్నారు గ్రామాలను ముంపుకు గురిచేసి అభివృద్ధి పనులు చేసే ఆలోచన తనకు లేదని వెల్లడించారు ఈ సమావేశంలో నాయకులు పాల్వాయి శ్రీనివాస్ ,రంజిత్ రెడ్డి ,చిట్యాల తిరుపతిరెడ్డి ,రాజిరెడ్డి ,తిరుపతి ,భరత్ ,కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి పండుగ సందర్భంగా మట్టి విగ్రహం!!



టేకులపల్లి (గౌతమ్ న్యూస్): వినాయక చవితి పండుగ హిందువులు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకునే పండుగ ఘనంగా అంగరంగ వైభవంగా నిర్వహించుకుంటారు ఈ పండుగ పెద్దలు పిల్లలు కుల మతం అనే భేదం లేకుండా ప్రతి ఒక్కరు పండుగ జరుపుకుంటారు ప్రతి మారుమూల పల్లె గ్రామాలలో పట్టణాలలో సైతం విగ్రహాలు పెట్టుకొని భక్తిశ్రద్ధలతో పూజించడం జరుగుతుంది కానీ గ్రామాలలో పట్టణాలలో వినాయక చవితి చందాల రూపంలో వినాయక చవితి కమిటీ ఆధ్వర్యంలో చందాలు దాతల సహకారాలు తీసుకొని వేల రూపాయల ఖర్చు పెట్టి వినాయకుని పండుగను జరుపుకోవడం సాధారణంగా మనం చూస్తూనే ఉంటాం కానీ ఆరవ తరగతి బాలాజీ స్కూల్ విద్యార్థి అంబాల దిలీప్ కుమార్ భారీ వర్షాలు కారణంగా నాలుగు రోజులు సెలవులు ఇవ్వడం జరిగింది ఈ విద్యార్థి స్వయంగా మట్టి తోటి వినాయకుడిని తయారు చేయడం జరిగింది ఇలా వారి టీచర్స్ చెప్పిన మాటలు వినాయకుడు తయారీకి వాడే రంగుల వల్ల కెమికల్స్ వల్ల పర్యావరణం హాని జరుగుతుందని తాను స్వతాగా మట్టి వినాయకుని తయారు చేయడం జరిగింది దీన్ని శనివారం భద్రపద మాసం శుక్ల చతుర్థి హస్త నక్షత్రం రోజు పార్వతి పరమేశ్వరుడు కుమారుడైన వినాయకుడు జన్మించిన దినం రోజు కావున పూజించడం జరుగుతుందని బాలుడు నైపుణ్య కళ నీ చూసి తల్లిదండ్రులు మరియు వారి వీధి ప్రజలు ఆనందం వ్యక్తపరిచారు



## రాయితో కొట్టి గాయపరిచారని ఫిర్యాదు!!

టేకులపల్లి (గౌతమ్ న్యూస్): టేకులపల్లి కి చెందిన అన్వేష్ అనే వ్యక్తి తో గొడవ పడి, రాయితో కొట్టి గాయపరిచారని అన్వేష్ కుటుంబ సభ్యులు టేకులపల్లి పోలీస్ స్టేషన్ కు వెళ్లి మూడ్ పవన్, భూక్యా సిద్దు వారిద్దరిపై కేసు నమోదు చేయమని ఫిర్యాదు ఇవ్వగా ఎస్ఐ పోగుల సురేష్ వారిపై కేస్ నమోదు చేసి దర్యాప్తు చేస్తామని హామీ ఇచ్చారు

## యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యం లో 338వ రోజు అన్నదాన కార్యక్రమం



వరంగల్ (గౌతమ్ న్యూస్): యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో మొగిలిచర్ల గ్రామం , గీసుగొండ మండలం , వరంగల్ జిల్లాకు చెందిన " క్రీ.శే ముక్కెర సతీష్ " జయంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు ముక్కెర సూర్యనారాయణ,యతిష్ సహకారంతో స్వయంకృషి మహిళా సొసైటీ వృద్ధాశ్రమంములుగు రోడ్డు , హనుమకొండ లో ఉన్న వృద్ధులకు 338వ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిం చడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముక్కెర సూర్యనారాయణ , యతిష్ , యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్ , వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ) , కానిస్టేబుల్ బొట్టు కమలాకర్ , కోలా రాజేష్ , ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్ , అలువల పృథ్వీ , ఉప్పరపల్లి రాజ్ కుమార్ , మునిగాల రాంప్రసాద్ , సృజన , జ్యోతి , భావన , బిటుకూరి యాకయ్య , పాలకుర్తి విష్ణు , ఎస్.కె ముస్తఫా , లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ ( హైకోర్ట్ అడ్వకేట్ ) , ఊరటి రవికుమార్ , యాద రవికుమార్ , చెలిమల్ల అశోక్ కుమార్ , తూనం రాము , సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్ , మోడెం రాజశేఖర్ గౌడ్ , నాగవెళ్ళి కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

## ర్యాంప్‌పై చంద్రబాబు.. పక్కనే దూసుకెళ్లిన రైలు

### బుడమేరు వాగు ఉద్ధృతిని పరిశీలించేందుకు మధురానగర్ రైల్వే పట్టాల వైపు సీఎం చంద్రబాబు వెళుతుండగా దూసుకెళుతున్న రైలు



అమరావతి–విజయవాడ (మధురానగర్), : బ్రిడ్జిపై వేగంగా దూసుకెళుతున్న రైలు.. పక్కనే రెండు, మూడడుగుల దూరంలో ర్యాంప్‌పై ముఖ్యమంత్రి చంద్రబాబు.. కిందికి చూస్తే ఉరకలెత్తుతూ ప్రవహిస్తున్న బుడమేరు... రైల్వేబ్రిడ్జిని దాటుకుని రైలు వెళ్లేవరకూ భద్రతా సిబ్బంది, అక్కడున్నవారిలో ఒకటే ఉత్కంఠ! చంద్రబాబు గురువారం విజయవాడలో బుడమేరు ముంపు ప్రాంతాల్లో పర్యటిస్తున్నప్పుడు చోటు చేసుకున్న ఈ సంఘటన చూస్తున్నవారిని కాసేపు ఊపిరి బిగబట్టేలా చేసింది. చంద్రబాబు వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తూ మధురానగర్ నుంచి దేవీనగర్ ప్రాంతానికి వెళ్లారు. బుడమేరు వరద ఉద్ధృతిని నిశితంగా పరిశీలించేందుకు ఆయన రైల్వేబ్రిడ్జిపైకి చేరుకున్నారు. ఆయన వెంట భద్రతా సిబ్బంది, ఉన్నతాధికారులు ఉన్నారు. ఆయన కొంతదూరం నడిచేసరికి ఎదురుగా రైలు వస్తోంది. దాన్ని గమనించిన చంద్రబాబు పక్కనే ఉన్న ర్యాంప్‌పైకి చేరుకున్నారు. భద్రతా సిబ్బంది, ఉన్నతాధికారులు కూడా ర్యాంప్‌పైకి చేరారు. చిన్న ర్యాంప్‌పై సీఎంతోపాటు ఎన్ఎస్‌జీ కమాండోలు, వ్యక్తిగత భద్రతా సిబ్బంది, అధికారులు రెయిలింగ్‌ను పట్టుకుని రైలు వెళ్లేవరకూ అలాగే నిల్చున్నారు. పక్కనే ఉన్న మరో బ్రిడ్జిపై నుంచి ఇదంతా చూస్తున్న ప్రజలు సీఎంకు ఏమైనా అవుతుందేమోనని ఆందోళనకు గురయ్యారు. రైలు వెళ్లిపోయాక సీఎం అక్కడినుంచి కదలడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

# శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనాలు కూల్చి, కొత్తవి నిర్మించాలి

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మహబూబాబాద్ మండలంలోని పెరస బంద తండ, ఈదులపుసపల్లి పాఠశాల సందర్శన

తీవ్ర వర్షాలతో దెబ్బతిన్న ప్రభుత్వ పాఠశాలలు

ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు





మానుకోట జిల్లా ప్రతినిధి (గౌతమ్ న్యూస్): జిల్లా వ్యాప్తంగా శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనాలు కూల్చివేసి, కొత్త భవనాలు నిర్మించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మహబూబాబాద్ మండలంలోని పెరసబండతండ, ఈదులపుసపల్లి పాఠశాలను సందర్శించి, ఈదులపుసపల్లి పాఠశాలలో శిథిలావస్థలో ఉన్న భవనం విద్యార్థులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ జిల్లాలో తీవ్ర వర్షాల వలన చాలా పాఠశాలలు నీట మునిగాయని, అలాగే ఇప్పటికీ కూడా చాలా పాఠశాలలో నీరు చేరి విద్యార్థులు చదువుకునే పరిస్థితి లేదు అన్నారు. ఈదులపుసపల్లి పాఠశాలకు ప్రవారీ గోడ లేకపోవడం వలన ఈ మధ్య కాలంలోనే దొంగతనం జరిగింది అని, పెరసబండతండ పాఠశాల ఎప్పుడూ కూలుతుందో తెలియక బిక్కు బిక్కు మంటూ చదువుకునే పరిస్థితి ఏర్పడింది అని., తక్షణమే జిల్లాలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి, శిథిలావస్థలో ఉన్న భవనాలు కూల్చి, కొత్త భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు లక్ష్మణ్, రాకేష్, మహేష్, వినయ్, ప్రవీణ్ పాల్గొన్నారు

# సర్టిఫికెట్లు మున్నేరుపాలు....!!!

### ఖమ్మం నగరాన్ని ముంచెత్తిన వరదలో కొట్టుకుపోయిన దాదాపు 500 మంది విద్యార్థుల సర్టిఫికెట్లు

### ప్రభుత్వం తమకు మళ్లీ సర్టిఫికెట్లు ఇప్పించాలని బాధితుల వినతి



ఖమ్మం(గౌతమ్ న్యూస్): ఒకరు కాదు.. ఇద్దరు కాదు.. సుమారు 500 మంది విద్యార్థుల విద్యార్హతల సర్టిఫికెట్లు మున్నేరుపాలయ్యాయి. టెన్త్ మొదలు పీజీ వరకు పూర్తి చేసిన విద్యార్థులే కాక కొందరు ఉద్యోగాలు చేస్తున్న వారి సర్టిఫికెట్లు సైతం వరదలో కొట్టుకుపోయాయి. దీంతో వారంతా దిక్కుతోచని పరిస్థితి ఎదుర్కొంటున్నారు ఖమ్మం నగరం, ఖమ్మం రూరల్ మండలాన్ని మున్నేరు వరద ముంచెత్తగా 50 కాలనీల్లోకి నీరు చేరింది. అందులో కొన్ని ఇళ్లు కొట్టుకుపోగా.. కొన్ని నేలమట్టమయ్యాయి. ఆదివారం తెల్లవారుజామున మున్నేరు వరద చుట్టుముట్టడంతో బాధితులు కట్టుబట్టలతో వెళ్లిపోయారు. వరద తగ్గాక వచ్చేసరికి వందలాది మంది విద్యార్థుల సర్టిఫికెట్లు వరదలో కొట్టుకుపోయాయి. మరికొందరికి చెందిన సర్టిఫికెట్లు పూర్తిగా తడిసిపోయాయి అలాగే పుస్తకాలు, కోచింగ్ మెటీరియల్, స్కూల్ యూనిఫారాలు, కంప్యూటర్లు/ల్యాప్‌టాప్‌లు కొట్టుకుపోవడం లేదా బురదమయం అయ్యాయి. దీంతో విద్యార్థులంతా కన్నీరుమున్నీరవుతున్నారు. పైచదువులకు లేదా పోటీ పరీక్షలకు దరఖాస్తు చేసుకొనేందుకు సర్టిఫికెట్లు లేని పరిస్థితి ఉందని వాపోతున్నారు. ప్రభుత్వం తమకు మళ్లీ సర్టిఫికెట్లు ఇప్పించాలని కోరుతున్నారు

### చదువుల తల్లులకు ఎంత కష్టం..

ఖమ్మం మున్నేటి ఒడ్డున వెంకటేశ్వరనగర్‌లో గట్టు రేణుక టైలరింగ్ చేస్తూ ఇద్దరు కూతుర్లను ఉన్నత విద్య చదివించింది. వారిలో తేజశ్రీ మమత మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ పూర్తి చేయగా.. పావని అదే కళాశాలలో బీఎస్సీ నర్సింగ్ మూడో సంవత్సరం చదువుతోంది. ఇద్దరూ మెరిట్ స్టూడెంట్స్ కావడంతో ఉచిత సీట్లు సంపాదించారు తేజశ్రీకి చెందిన ఎంబీబీఎస్, ఇంటర్, టెన్త్ సర్టిఫికెట్లు తడిసి ముద్దయ్యాయి. ఎంబీబీఎస్ స్టడీ మెటీరియల్ బురదమయమైంది. పావని సర్టిఫికెట్లు బురదలో కూరుకుపోయాయి. ల్యాప్‌టాప్‌తోపాటు స్టడీ మెటీరియల్ కలిపి రూ.1.50 లక్షల వరకు ఉంటుంది. ఇంట్లో 90 శాతం మేర సామగ్రి కొట్టుకుపోవడంతో తమను ఆదుకోవాలని రేణుక, వారి పిల్లలు అధికారులను వేడుకుంటున్నారు

### ఉద్యోగానికి రమ్మనే లోపే..

ఖమ్మం వెంకటేశ్వరనగర్‌కు చెందిన పోరండ్ల వినయ్‌కుమార్ శ్రీచైతన్య ఇంజనీరింగ్ కాలేజీలో ఇంజనీరింగ్ పూర్తి చేశారు. ఇటీవల హైదరాబాద్‌లో ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఇంటర్వ్యూకు హాజరైన ఆయనకు ఈ నెల 2న సర్టిఫికెట్లతో రావాలని పిలుపు వచ్చింది. ఇంతలోనే ఆదివారం (1వ తేదీన) వారి ఇంటిని వరద తాకింది గంటగంటకు వరద తీవ్రత పెరగడంతో ప్రాణాలు కాపాడుకునేందుకు వినయ్‌కుమార్ తల్లిదండ్రు లతో కలిసి పునరావాస కేంద్రానికి వెళ్లగా ఆయన సర్టిఫికెట్లు కొట్టుకుపోయాయి. రూ.70 వేల విలువైన రెండు లాప్‌టాప్‌లు కూడా మున్నేటి పాలయ్యాయి. స్టీల్ షాపులో పనిచేస్తూ తనను తల్లిదండ్రులు చదివించారని.. ఇప్పుడు ఉద్యోగానికి ఎలా అర్హత సాధించాలో తెలియడం లేదని వినయ్‌కుమార్ ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.

# గురుకులాలపై ప్రభుత్వం ఫోకస్..!

# ఇక అన్ని రెసిడెన్షియల్ స్కూళ్ల ప్రక్షాళన



హైదరాబాద్ (గౌతమ్ న్యూస్): ఇప్పటి వరకు గురుకులాలు అంటే.. కులం, మతం ప్రాతిపదికన కొనసాగుతున్నాయనే అపోహ ప్రజల్లో ఉంది.ఇప్పటి వరకు గురుకులాలు అంటే.. కులం, మతం ప్రాతిపదికన కొనసాగుతున్నాయనే అపోహ ప్రజల్లో ఉంది.అయితే.. వాటన్నింటికీ చెక్ పెట్టేందుకు ప్రభుత్వం రంగంలోకి దిగింది. ప్రస్తుతం ఉన్న గురుకులం వ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేసేందుకు కసరత్తు చేస్తున్నది. కులం, మతం ప్రాతిపదికన కాకుండా అందరికీ ఒకే తరహా రెసిడెన్షియల్ స్కూల్స్ ఉండాలని డిమాండ్ వస్తుండడంతో.. రాష్ట్రవ్యాప్తంగా ఇండిగ్రేటెడ్ రెసిడెన్సియల్ స్కూల్స్ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నది. ఇప్పటికే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నియోజకవర్గమైన మధిరలో పైలెట్ ప్రాజెక్టు కింద ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం జరుగుతున్నది. అదే తరహాలో రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ఆలోచన చేస్తున్నది.

### 55 ప్రశ్నలతో క్వశ్చనేర్

ప్రస్తుతం ఉన్న గురుకులం వ్యవస్థలో తీసుకురావాల్సిన మార్పులపై స్టూడెంట్స్, పేరెంట్స్, విద్యావేత్తలు, ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించేందుకు ప్రభుత్వం రెడీ అయింది. ఏకపక్షంగా విధానాలు రూపొందించి, పిల్లలపై రుద్దడం వల్ల ఉపయోగం ఉండదని అభిప్రాయానికి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విస్తృతంగా అభిప్రాయాలు సేకరించేందుకు సిద్ధమైంది. ఇందుకు 55 ప్రశ్నలతో కూడిన క్వశ్చనేర్‌ను రూపొందించింది. ఫీల్డ్ నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ ఆధారంగా గురుకులాల్లో వసతులను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ నేతృత్వంలో ప్రస్తుతం రెసిడెన్సియల్ స్కూల్స్‌లో ఉన్న సిస్టమ్‌పై సమగ్రంగా అధ్యయనం చేస్తుండగా.. ముందుగా ప్రభుత్వం నుంచి అందించాల్సిన సహాయ సహకారాలపై ఆరా తీస్తున్నారు.

### పావు వంతు గురుకులాలకే సొంత బిల్డింగ్స్

రాష్ట్రవ్యాప్తంగా 1,024 గురుకులాలు (ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, రెసిడెన్సియల్) ఉండగా, అందులో కేవలం 324 గురుకులాలకే సొంత భవనాలు ఉన్నాయి. మిగతా స్కూల్స్ ప్రైవేటు భవంతుల్లోనే కొనసాగుతున్నాయి. అక్కడ సరైన వసతులు లేకపోవడంతో పిల్లలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దాంతో దశలవారీగా అన్ని గురుకులాలకు సొంత భవనాలు నిర్మించేందుకు ప్రభుత్వం ప్లాన్ చేస్తున్నది. ఒక్కో గురుకులం కనీసం 10 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించాలని భావిస్తున్నది. అన్ని రెసిడెన్షియల్ స్కూల్స్‌లో క్లాస్ రూమ్స్, లైబ్రరీ, మోడ్రన్ డైనింగ్, కిచెన్, రీడింగ్ టెబుల్స్, వాటర్ ఫిల్టర్స్ ఏర్పాటు చేయాలని ప్లాన్ చేస్తున్నది.

### త్వరలో పెండింగ్ రెంట్స్ క్లియర్

ప్రైవేటు భవనాల్లో కొనసాగుతున్న గురుకులాలకు సంబంధించి దాదాపు రూ.70 కోట్ల వరకు అద్దె పెండింగ్‌లో ఉన్నట్టు ప్రభుత్వం అంచనా వేసింది. త్వరలో వాటిని క్లియర్ చేసి, ఆ బిల్డింగ్స్‌లో పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయాలని ఓనర్లకు టార్గెట్ పెట్టనుంది. పిల్లల సంఖ్యకు అనుగుణంగా టాయిలెట్ల నిర్మాణం, బెడ్స్, దోమల బెడదను ఆరికట్టేందుకు రెగ్యులర్‌గా ఫాగింగ్, కిటికీలకు జాలీల ఏర్పాటుకు ఆదేశించనున్నారు. పాములు సంచరించకుండా, పరిసరాలను క్లీన్ చేసేందుకు ప్రత్యేక చొరవ చూపనున్నారు. అలాగే సొంత బిల్డింగ్స్ ఉన్న గురుకులాల్లో సమస్యలను గుర్తించి, పరిష్కరించేందుకు రంగంలోకి దిగనున్నారు. అందుకోసం నిధులను విడుదల చేయాలని ప్రభుత్వం భావిస్తున్నది.

### మెస్‌చార్జీల పెంపు!

ప్రస్తుతం గురుకులాల్లో చదువుతున్న ఒక్కో విద్యార్థికి ప్రభుత్వం అందిస్తున్న మెస్ చార్జీలతో నాణ్యమైన ఫుడ్ అందించలేకపోతున్నారు. ప్రస్తుతం 5,6,7 క్లాస్ స్టూడెంట్స్‌కు రోజుకు రూ.31.6 పైసలు అందిస్తుండగా.. 8,9,10 చదవుతున్న పిల్లలకు రూ.36.66 పైసలు, ఇంటర్, డిగ్రీ స్టూడెంట్స్‌కు రూ.50 ఖర్చు చేస్తున్నారు. ఈ చార్జీలతో టిఫిన్, లంచ్, డిన్నర్, వారంలో రెండుసార్లు నాన్ వెజ్ అందించడం కష్టంగా మారిందనే విమర్శలు ఉన్నాయి. అందుకని త్వరలో మెస్ చార్జీలను పెంచాలని ప్రభుత్వం భావిస్తున్నది. ప్రస్తుత మార్కెట్ ధరలకు అనుగుణంగా ఒక్కో విద్యార్థికి పౌష్ఠికాహారం అందించేందుకు ఎంత మేరకు మెస్ చార్జి ఇవ్వాలనే అంశంపై ఆరా తీస్తున్నది.

### గురుకులాలను ప్రక్షాళన చేస్తాం: భట్టి విక్రమార్క, డిప్యూటీ సీఎం

విస్తృత అభిప్రాయాల మేరకే గురుకులాలను ప్రక్షాళన చేస్తాం. ఏకపక్షంగా నిర్ణయాలను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రోత్సహించదు. పిల్లలకు సరైన విద్యతోపాటు, ఆధునిక వసతులు కల్పించేందుకు ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేస్తాం.

### మార్పులకు శ్రీకారం చుట్టాం: పొన్నం ప్రభాకర్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి

ప్రస్తుత అకడమిక్ ఇయర్ నుంచే గురుకులాల్లో మార్పులకు శ్రీకారం చుట్టాం. ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేసేందుకు ఆ వర్గం, ఈ వర్గం అనే తేడా లేకుండా అడ్మిషన్ కోసం స్టూడెంట్స్‌ను చేర్చుకోవాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చాం. పెండింగ్‌లో ఉన్న అద్దెలను చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. వెంటనే అన్నిరకాల సౌకర్యాలు అందించాలని ఓనర్లను ఆదేశించినం.

## సీఎం అరవింద్ కేజ్రీవాల్ బెయిల్ పిటిషన్‌పై తీర్పు రిజర్వ్ చేసిన సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ,: ఢిల్లీ మద్యం విధానంలో మనీ ల్యాండరింగ్ వ్యవహారంలో సీఎం అరవింద్ కేజ్రీవాల్ బెయిల్ పిటిషన్‌తోపాటు తన అరెస్ట్‌ను సవాల్ చేస్తూ.. దాఖలు చేసిన పిటిషన్లపై సుప్రీంకోర్టు గురువారం విచారణ జరిపింది. అందుకు సంబంధించిన తీర్పును సుప్రీంకోర్టు రిజర్వ్ చేసింది. ఢిల్లీ సీఎం కేజీవాల్ దాఖలు చేసిన పిటిషన్లపై గురువారం జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఉజ్జల్ భూయన్‌తో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం విచారించింది. అనంతరం ఈ కేసులో తీర్పును మంగళవారానికి సుప్రీంకోర్టు ధర్మాసనం రిజర్వ్ చేసింది. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో బెయిల్‌తోపాటు తనను అరెస్ట్ చేయడంపై ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ సుప్రీంకోర్టులో రెండు వేర్వేరు పిటిషన్లు దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో ఈ పిటిషన్లపై విచారించిన సుప్రీంకోర్టు.. తన తీర్పును సెప్టెంబర్ 10వ తేదీకి వాయిదా వేసింది. ఈ ఏడాది మర్చి 21వ తేదీన ఢిల్లీ మద్యం కుంభకోణంలో మనీ ల్యాండరింగ్ వ్యవహారంలో ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను ఈడీ అరెస్ట్ చేసింది. అనంతరం తీహాడ్ జైలుకు ఆయన్ని తరలించింది. జూన్ 26న ఆయన్ని సీబీఐ అరెస్ట్ చేసింది. ఆ క్రమంలో మనీ ల్యాండరింగ్ వ్యవహారంలో సుప్రీంకోర్టు సీఎం కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. కానీ అప్పటికే ఆయన్ని సీబీఐ అరెస్ట్ చేయడంతో.. కేజ్రీవాల్ తీహాడ్ జైల్లోనే ఉండిపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇక ఈ కేసులో ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ మాత్రమే జైల్లో ఉన్నారు. ఈ ఆగస్ట్‌లో ఇదే కేసులో ఆరోపణలు ఎదుర్కొని అరెస్టయిన ముగ్గురు.. ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోడియా, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కె. కవిత, ఆప్ పార్టీ కమ్యూనికేషన్ మాజీ ఇన్‌ఛార్జ్ విజయ్ నాయర్‌లు బెయిలుపై విడుదలయ్యారు. ఇక ఇదే కేసులో గతంలో అరెస్టయిన ఆప్ రాజ్యసభ సభ్యుడు సంజయ్ సింగ్ ఈ ఏడాది ఏప్రిల్‌లో బెయిల్‌పై విడుదలైన సంగతి తెలిసిందే.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి అస్వస్థత



**అమరావతి,:** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. పవన్ కళ్యాణ్ వైరల్ ఫీవర్, తీవ్రమైన దగ్గుతో బాధపడుతున్నారు. కొద్ది రోజులుగా జ్వరంతోనే బాధపడుతున్న ఆయన విజయవాడ వరదలపై సమీక్షలు నిర్వహించారు. గురువారం కూడా ఆయన అస్వస్థతతోనే అధికారులతో సమావేశమై పలు సూచనలు చేశారు. ప్రస్తుతం ఆయనకు ఫీవర్ ఇంకా ఎక్కువ కావడంతో విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించారు. ఇక నేడు వరద ప్రభావిత ప్రాంతాలపై సమీక్ష నిర్వహించిన పవన్ కళ్యాణ్.. వరద తగ్గిన ప్రాంతాలలో వెంటనే సూపర్ క్లోరినేషన్ చేయడం, పారిశుద్ధ్య పనులను వేగవంతంగా చేయాలని అధికారులను ఆదేశించారు. పనుల్లో ఏమాత్రం అలసత్వం వహించినా ప్రజలంతా తీవ్రమైన అనారోగ్యాల బారిన పడే ప్రమాదం ఉందని అధికారులను హెచ్చరించారు. అలాగే ఏలేరు రిజర్వాయర్ వరద పై అధికారులను ఎప్పటికప్పుడు అడిగి వివరాలు తెలుసుకుంటున్నారు పవన్ కళ్యాణ్. ఇక పవన్ కళ్యాణ్ వైరల్ ఫీవర్ తో బాధపడుతున్నారని తెలిసిన ఆయన అభిమానులు ఆందోళనకు గురవుతున్నారు.

## బుడమేరు గండ్లను పరిశీలించిన కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్



అమరావతి: విజయవాడలో వరద ముంపుతో నష్టపోయిన ప్రాంతాలను కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ పరిశీలించారు. ఏరియల్ సర్వే ద్వారా బుడమేరు, క్యాచ్‌మెంట్ ఏరియాలను పరిశీలించారు. అనంతరం వరద ప్రభావిత ప్రాంతాలైన జక్కంపూడి మిల్క్ ఫ్యాక్టరీ, కండ్రిక, అజిత్‌సింగ్ నగర్‌లను పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో జరిగిన నష్టాన్ని రాష్ట్ర మంత్రి నారా లోకేశ్.. కేంద్ర మంత్రికి వివరించారు. ఏరియల్ సర్వే అనంతరం ముఖ్యమంత్రి నివాసంలోని హెలీప్యాడ్‌కు చేరుకున్నారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో వరద కారణంగా దెబ్బతిన్న ప్రకాశం బ్యారేజీ గేట్లను పరిశీలించనున్నారు. అనంతరం జక్కంపూడి కాలనీ మిల్క్ ఫ్యాక్టరీ ప్రాంతాన్ని ఎన్డీఆర్ఎఫ్ బోట్‌లో వెళ్లి పరిశీలించనున్నారు. విజయవాడ కలెక్టరేట్‌లోని కమాండ్ కంట్రోల్ రూమ్‌కు చేరుకుని వరద కారణంగా దెబ్బతిన్న ప్రాంతాలపై ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను కేంద్ర మంత్రి తిలకించనున్నారు. గన్నవరం విమానాశ్రయంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు, ఎంపీ పురందేశ్వరి, ఎమ్మెల్యే సుజనాచౌదరి తదితరులు కేంద్రమంత్రికి స్వాగతం పలికారు.

## విద్యా వ్యవస్థ ఇంకా బలోపేతం కావాలి



సిద్దిపేట జిల్లా: విద్యావ్యవస్థ ఇంకా బలోపేతం కావాలని మాజీ మంత్రి, సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీష్?రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని టీటీసీ భవనంలో గురుపూజోత్సవం సందర్భంగా ఈరోజు(గురువారం) జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార వేడుకలు జరిగాయి. ఈ వేడుకల్లో హరీష్?రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్?రావు మాట్లాడుతూ... సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదిన సందర్భంగా గురు పుజోత్సవం జరుపుకుంటారని తెలిపారు. ఈ గురువులు అందరికీ గురు పుజోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయులకు సమాజంలో ఒక ప్రత్యేకమైన స్థానం ఉందని వివరించారు. ఎవరికి దొరకని గౌరవం ఒక ఉపాధ్యాయునికి దొరుకుతుందని అన్నారు. సిద్దిపేట జిల్లా ఉపాధ్యాయులు ఎప్పుడు సిద్దిపేట గౌరవాన్ని కాపాడారని చెప్పారు. రాష్ట్రంలో పదోతరగతి ఫలితాల్లో సిద్దిపేటను రెండో స్థానంలో ఉపాధ్యాయులు నిలిపారని ప్రశంసించారు. రాష్ట్రంలో సిద్దిపేట జిల్లా త్రిబుల్ ఐటీలో మొదటిస్థానంలో ఉందని తెలిపారు. మాజీ సీఎం కేసీఆర్ ప్రభుత్వ తెలంగాణలోని పాఠశాల్లో ఇంగ్లీష్ మీడియం ప్రవేశ పెట్టారని చెప్పారు. 'మన ఊరు - మన బడి' పథకంలో ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ విద్యా ప్రారంభించామని తెలిపారు. 'మన ఊరు - మన బడి' పనులను కాంగ్రెస్ ప్రభుత్వం మధ్యలోనే ఆపేసిందని ఆరోపణలు చేశారు.రాష్ట్రంలో 1700 ప్రభుత్వ పాఠశాలలు ఈ విద్యా సంవత్సరం మూతపడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఉపాధ్యాయులకు సంబంధించిన నాలుగు డీఏలు ఇంకా పెండింగ్?లో ఉన్నామని..వాటిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాల్లో ఉచిత కరెంటు లేదని.. స్కవెంజరు?లు లేరని చెప్పారు.? విద్యా వలంటీర్లు, ఉపాధ్యాయులు లేక పాఠశాలలు మూతపడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని తీసివేతలు, ఏరివేతలు కోతలు పెడుతున్నారని ఆరోపణలు చేశారు. కేసీఆర్ ప్రభుత్వంలో విద్యా నిలయంగా సిద్దిపేటను మార్చుకున్నామని చెప్పారు. ?సిద్దిపేట ప్రజలు అన్ని చదువులు చదవాలని అన్ని కోర్సులు అందుబాటులోకి తెచ్చినట్లు హరీష్?రావు వెల్లడించారు.

## పంజాబ్‌లో పెట్రోల్, డీజిల్‌పై వ్యాట్ పెంచారు



**న్యూఢిల్లీ,:** పంజాబ్‌లో పెట్రోల్, డీజిల్‌పై వ్యాట్ పెంచారు. పెట్రోల్‌పై 61 పైసలు, డీజిల్‌పై 92 పైసలు వ్యాట్ పెరిగింది. పంజాబ్ కేబినెట్ సమావేశం అనంతరం ఆర్థిక మంత్రి హర్పాల్ చీమా ఈ విషయాన్ని వెల్లడించారు.వ్యాట్‌ను పెంచడం వల్ల డీజిల్‌పై రూ.395 కోట్లు, పెట్రోల్‌పై రూ.150 కోట్ల ఆదాయం వస్తుందని చీమా తెలిపారు. హిమాచల్, రాజస్థాన్, హర్యానా కంటే పంజాబ్‌లో పెట్రోల్, డీజిల్‌పై వ్యాట్ తక్కువగా ఉందని కూడా ఆయన చెప్పారు.ఈరోజు జరిగిన కేబినెట్ సమావేశంలో ఫార్మింగ్ పాలసీపై చర్చించామని చీమ తెలిపారు. ఈ విధానంలో భూగర్భ జలాల మట్టంపై చర్చ జరిగిందని తెలిపారు. పంజాబ్‌లోనూ విద్యా విధానాన్ని తీసుకువస్తామని చెప్పారు. రాష్ట్రంలో నైపుణ్యం, సాంకేతిక ఆధారిత విద్యా విధానం తీసుకురానున్నట్లు పేర్కొన్నారు. విద్యా నిపుణుల సహకారంతో పాలసీని రూపొందించనున్నట్లు తెలిపారు. స్కూల్ ఆఫ్ ఎమినెన్స్‌లో ప్రవేశానికి రెండు లక్షల మంది పిల్లలు నమోదు చేసుకున్నారని వెల్లడించారు.ఈరోజు జరిగే మంత్రివర్గ సమావేశంలో వ్యవసాయ విధానంపై చర్చించేందుకు సీఎం భగవంత్ మాన్ రైతులను హాజరు కావాల్సిందిగా పిలుపునిచ్చారు. దీనిపై రైతులు కూడా తమ పక్షం వహిస్తారని.. రైతు సంఘాల సహకారంతో పాలసీని జారీ చేయనున్నట్లు తెలిపారు.

# టెక్నాలజీతో అగ్రగామిగా నిలిచేందుకు..

### పెట్టుబడులు, ఉపాధి, నూతన ఆవిష్కరణలు లక్ష్యంగా సర్కారు ప్రణాళికలు
### విద్య, వైద్యం, వ్యవసాయం తదితర రంగాల్లో ఏఐ వినియోగానికి కసరత్తు
### 5, 6 తేదీల్లో జరగనున్న తెలంగాణ గ్లోబల్ ఏఐ సమ్మిట్




హైదరాబాద్: ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగంలో వస్తున్న ఆధునిక సాంకేతికతను అనుకూలంగా మలచుకొని పెట్టుబడులు, ఉపాధి కల్పన, ఆవిష్కరణల రంగాల్లో అగ్రగామిగా నిలవాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఈ నెల 5, 6 తేదీల్లో రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ గ్లోబల్ ఏఐ సమ్మిట్ పేరిట రెండు రోజుల సదస్సు నిర్వహిస్తోంది. ఈ సదస్సు ద్వారా కృత్రిమ మేథ (ఏఐ) సహా ఎమర్జింగ్ టెక్నాలజీకి సంబంధించి ప్రభుత్వం పలు కీలక ప్రకటనలు చేసే అవకాశం ఉంది.

### పాఠ్య పుస్తకాల్లో 'ఏఐ పాఠాలు'

కృత్రిమ మేథ (ఏఐ)కు ఉన్న భవిష్యత్తు దృష్ట్యా ఇప్పటి నుంచే ఈ రంగం అభివృద్ధికి మౌలికవసతులు కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. తద్వారా కొత్త తరం ఆవిష్కర్తలు, పెట్టబడిదారులను రప్పించడం లక్ష్యంగా ప్రణాళికలు రూపొందిస్తోంది. రాష్ట్రంలో వ్యవసాయం, ఆరోగ్యం, విద్య తదితర రంగాల్లో ఏఐ సాంకేతికత వినియోగం ద్వారా అభివృద్ధి సాధించాలని భావిస్తోంది. ఏఐ సాయంతో వ్యవసాయ ఉత్పాదకత పెంచడం, పౌరులందరికీ డిజిటల్ హెల్త్ కార్డులు జారీ చేయడంతోపాటు ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఏఐ పాఠ్యాంశాలను చేర్చాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఏఐతోపాటు ఇతర ఎమర్జింగ్ టెక్నాలజీ పాఠాలను బోధించడం ద్వారా భవిష్యత్తు తరానికి నిత్య జీవితంలో వాటి వినియోగంపై అవగాహన పెంచడం సాధ్యమవుతుందని భావిస్తోంది. ఏఐ ద్వారా వాతావరణ మార్పులను ముందే గుర్తించి రైతులు, ప్రజలను అప్రమత్తం చేసేలా నూతన ఆవిష్కరణలకు ఊతమివ్వనుంది.

### స్కిల్స్ యూనివర్సిటీలో ఏఐకి ప్రాధాన్యత

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీలో ఏఐ సాంకేతికతపై ప్రత్యేక శిక్షణ ఇచ్చేలా కోర్సులకు రూపకల్పన జరుగుతోంది. మరోవైపు ప్రభుత్వం చెబుతున్న ఫోర్త్ సిటీలోనూ ఏఐ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో విడుదల చేయనున్న నూతన పారిశ్రామిక పాలసీని కూడా ఏఐ టెక్నాలజీ రంగంలో పెట్టుబడుల ఆకర్షణ, ఆవిష్కరణలు, ఇంక్యుబేటర్లు, స్టార్టప్‌లను ప్రోత్సహించేలా రూపొందిస్తున్నారు. ఇతర సాంకేతికతలతో ఏఐ మేళవింపు ద్వారా దేశీయ పరిస్థితులకు అనుగుణంగా 'డ్రైవర్ లెస్ టెక్నాలజీ'పై ఐఐటీ హైదరాబాద్‌లో పరిశోధనలు జరుగుతున్నాయి. దేశీయంగా రోడ్లు, మౌలికవసతులకు సంబంధించిన అనేక సంక్లిష్ట అంశాలను దృష్టిలో పెట్టుకొని 'డ్రైవర్ లెస్'వాహనాలపై జరుగుతున్న పరిశోధనల విషయంలో ఆసక్తి చూపుతున్న ప్రభుత్వం వీలైనంత త్వరగా కొత్త టెక్నాలజీని రాష్ట్రంలో అందుబాటులోకి తేవాలని భావిస్తోంది.

# కేంద్రం సాయమేది!




భారీవర్షాలు తెలుగు రాష్ట్రాలను వణికించాయి. మరోసారి తెలంగాణ ఆగమాగమైంది. వ్యవస్థలన్ని స్తంభించాయి. బాధితుల ఆక్రం దనలు మిన్నంటాయి. గతం నుంచి సర్కారు గుణపాఠాలు నేర్వక, మళ్లీ బాధితులు సామాన్య ప్రజలే అయ్యారు. ఇప్పుడూ నిర్లక్ష్యం వహిస్తే భవిష్యత్లోనూ ఇలాంటి విపత్తులే రాష్ట్రాన్ని కబలిస్తాయి. 22 జిల్లాల్లోని 173 మండలాలు వరద బురదలో తేలియాడుతుండటం చేదునిజం. కాంగ్రెస్ సర్కారు తక్షణ సాయం కింద రూ.5500 కోట్లు ఇవ్వాలని మోడీ సర్కారును కోరింది. విషయం తెలిసి ఆగమేఘాల మీద తెలుగు ముఖ్య మంత్రులతో మాట్లాడిన మన ప్రధాని, మాటలకే పరిమితమయ్యారు. సాయం కోసం ఇరు రాష్ట్రాలు చేతులు చాచి ఆరు రోజులవుతున్నా, దమ్మిడి విదల్చలేదు. నిరంతరం నీతివాక్యాలు చెప్పే నాగ్పూర్ వారసులకు వరద బాధితుల ఆర్తనాదాలు వినిపించడం లేదేమో! దక్షిణ, ఉత్తర, ఈశాన్య భారతంలోని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కేరళ, తమిళనాడు అసోం, మిజోరం, త్రిపుర, గుజరాత్,మధ్యప్రదేశ్, రాజస్థాన్, హిమాచల్ప్రదేశ్, నాగాలాండ్ ఇటీవల వర్షాలు, వరదలకు అతలాకుతలమయ్యాయి. ఒక్క గుజరాత్కు మాత్రమే యుద్ధప్రాతిపదికన ఇంటర్ మినిస్టీరియల్ కేంద్ర బృందాన్ని (ఐఎంసీటీ) పంపిన మోడీ, మిగతా రాష్ట్రాలను అలక్ష్యం చేస్తున్నారు. కొండ చరియలు విరిగిపడి భారీ విపత్తునకు లోనైన కేరళకు వెళ్లిన ప్రధాని మోడీ, తక్షణ సాయం కింద రూ.వెయ్యి కోట్లు ఇవ్వాలన్న సీఎం పినరయి విజయన్ విజ్ఞప్తిని పెడ చెవినపెట్టారు. కోవిడ్తో పాటు కనివిని ఎరగని రీతిలో వరదలను పక్కాగా ఎదుర్కొన్న సీపీఐ(ఎం) పాలిత రాష్ట్రం కేరళం. గల్ఫ్ నుంచి కేరళకు వచ్చిన రూ.700 కోట్లను మానవత్వాన్ని మరిచి కేవలం రాజకీయాల కోసమే అడ్డుకున్న ఘనత బీజేపీదే. సమాఖ్య వ్యవస్థను తుంగలో తొక్కిన కేంద్ర సర్కారు విధానాలను అడ్డుకోవాల్సినవే. రాష్ట్రాల నుంచి వరద నష్టాల నివేదికలు అందిన తర్వాతే ఐఎంసీటీ బృందాలు గతంలో బాధిత ప్రాంతాలకు వెళ్లేవి. కొత్త చట్టం మేరకు విపత్తు జరిగిన వెంటనే రాష్ట్రాల్లో పర్యటించి, అక్కడికక్కడ పరిస్థితులు, నష్టాలను అంచనా వేసి కేంద్రానికి నివేదిక లివ్వాలి. ఇప్పుడా హడావిడి కేవలం గుజరాత్లో తప్ప మరే రాష్ట్రంలోనూ కనిపించదు. తెలంగాణ సీఎం రేవంత్ లేఖ రాసినా, ఒక్క ఐఎంసీటీ బృందం రాష్ట్రం గడపతొక్కక పోవడం 'మోషా'ల చిత్తశుద్ధిని ప్రశ్నార్థకం చేస్తున్నది. అలాగే గుజరాత్లో ప్రధాని మోడీ స్వయంగా అక్కడి ముఖ్య మంత్రిలా వరద పరిస్థితులను సమీక్షిస్తూ పర్యవేక్షిస్తున్నారు. మరి రాజ్యాంగం మాటేంటి? అది చెప్పే సమానత్వం సంగతేంటి? అవసరమైతే రాష్ట్రాలకు హెలికాప్టర్లను పంపిస్తామన్న మోడీ మాటలు గాలి కబుర్లే అయ్యాయి. మాటలు కోటలు దాటుతున్నా, చేతలు గడప దాటడం లేదు. ప్రధానికి తరచూ కోరస్ చేప్పే కేంద్ర మంత్రి కిషన్రెడ్డి, అదనపు నిధులను సాధించకుండా ప్రస్తు తం ఉన్న నిధు లను వాడుకోవాలని ఉచిత సలహా పడేయడం విడ్డూరం. ఇదిలావుంటే, వరద పరిస్థితి వివరాలతో పాటు వివిధ రికార్డులు, డాక్యుమెంట్లు పంపాలంటూ కేంద్రం, చాంతాడంతా లేఖను రాష్ట్రానికి పంపడం గమనార్హం. కన్నీటి సంద్రమైన రాష్ట్రం ముఖచిత్రాన్ని, బాధితుల హాహాకారాలను వినేందుకు, చూసేందుకు మోడీకి మన సొప్పడం లేదు కాబోలు.జాతీయ విపత్తు నిర్వహణా చట్టం,2005తో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ ఏర్పాటయ్యాయి. ఆ చట్టంలోని సెక్షన్ 48(1)(ఏ) ప్రకారం ఈ సంస్థలకు విపత్తుల సమర్థ నిర్వహణకుగాను కనీస నిధులను ఇవ్వ కుండా కేంద్రం నిర్వీర్యం చేస్తున్నది.14వ, 15వ ఆర్థిక సంఘాలూ ప్రకృతి విపత్తుల్లో రాష్ట్రాలకు అండగా నిలబడి ఆర్థికసాయం చేయాల్సిన బాధ్యత కేంద్రానిదే అని నొక్కిచెప్పాయి.80:20 నిష్పత్తిలో కేంద్ర, రాష్ట్రాలు భరించాలని స్పష్టం చేశాయి. మరి ఇది అమలవుతోందా? తాను రూపొందించిన చట్టాన్ని తానే ఉల్లంఘిస్తున్నది.అది బీజేపీకే సిగ్గుచేటు. కోవిడ్లో తెలంగాణ అల్లాడుతూ రూ.11,092 కోట్లు సాయం అర్థిస్తే, కేంద్రం రెండు దఫాలుగా రూ. 673.5 కోట్లిచ్చి చేతులు దులుపుకుంది. 2020లోనూ వరదలకులోనై రూ.9,400 కోట్లు అడిగితే, అప్పుడూ నిరాశే మిగిల్చింది. అదే బీజేపీ పాలిత రాష్ట్రాలకు వేలకోట్లు కుమ్మరించిన మాట వాస్తవం కాదా? ఇది బీజేపీ కుత్సిత రాజకీయాలకు మచ్చుతునక. విపత్తు సమయాల్లో కేంద్ర, రాష్ట్రాలు సమన్వయం చేసుకోవాలి. రాజకీయపార్టీలూ సంయమనం పాటించాలి. అంతా ఉమ్మడిగా ఒక పట్టుపట్టి వరద బాధితులను గట్టెక్కించాలి. ఎన్నికలప్పుడే రాజకీయాలు అంటూ నీతులు చేప్పే బీఆర్ఎస్, ఇప్పుడు బురద రాజకీయాలకు తెగబడటం సముచితం కాదు. ప్రజలు, బాధితులు గమనిస్తున్నారు. బాధల్లో ఉన్నవారిని అక్కునచేర్చుకోవాలి. బాధ్యతగా భరోసానివ్వాలి.బాధితుల నిస్సహాయతను అవకాశంగా తీసుకుంటే, అద:పాతాళానికి తొక్కేరోజులు స్థానిక సంస్థల ఎన్నికల రూపేణా ముందరే ఉన్నాయనే సంగతిని ఇరుపార్టీలూ మరవకూడదు.

# యోగి కనుసన్నల్లో 'మీడియా'



'ఒక సమాచారం ఇవ్వడం వల్ల ఎక్కువ నష్టం జరుగుతుందా? లేక ఆ సమాచారాన్ని ఇవ్వకుండా నిషేధించటం వల్ల ఎక్కువ నష్టం జరుగుతుందా? అన్న ప్రశ్నలను వివేకంతో, విచక్షణతో బేరీజు వేసిన తరువాతనే మీడియాపై చర్యలకు పూనుకోవాలని అత్యున్నత న్యాయస్థానం బ్లూమ్బెర్గ్ వర్సస్ జీ ఎంటర్టైన్మెంట్స్ కేసులో స్పష్టం చేసింది. మీడియాపై కత్తి కట్టి వ్యవహరిస్తూ, పత్రికాస్వేచ్ఛను కర్కశంగా అణచి వేస్తున్న పాలకుల ఏలుబడిలో సుప్రీంకోర్టు ఇలాంటి వ్యాఖ్యలు చేయడం హర్షణీయం. తాజాగా ఉత్తరప్రదేశ్లో యోగీ సర్కార్ తీసుకువచ్చిన 'మీడియా విధానం' సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు విరుద్ధంగా ఉంది. దేశంలో బ్రాడ్ కాస్టింగ్ తీసుకురావడం ద్వారా మీడియాపై ఆధిపత్యం చెలాయించాలనుకున్న మోడీ సర్కార్ బిల్లు తీసుకురావడానికి ప్రయత్నించింది. దానిపై తీవ్ర ప్రతిఘటన ఎదురుకావడంతో మోడీ ప్రభుత్వం ఆ బిల్లును పక్కన పెట్టింది. కానీ, యోగీ తమ రాష్ట్రం కోసం ప్రత్యేకంగా ఒక మీడియా విధానాన్ని రూపొందించారు. తమ ప్రభుత్వాన్ని పొగిడే వారికి నెలకు ఎనిమిది లక్షలదాకా వ్యాపార ప్రకటనల రూపంలో ఆదాయం వచ్చే దారి చూపిస్తారట. అదే వారి ప్రభుత్వంలో లోపాలను తెలియజేసే వారిపై చట్టరీత్యా చర్య తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేశారు. ఇది వారు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక, విద్వేష పూరిత విధానాలను ఎండగట్టే వారిని సహించేదిలేదని హెచ్చరించడానికే రూపొందించిన విధానం. ప్రజలకు అవసరమైన సమాచారాన్ని సేకరించటం, ప్రచురించటం, ప్రసారం చేయడం మీడియా బాధ్యత. ఇతరుల వ్యక్తిగత స్వేచ్ఛకు, గోప్యతకు భంగం వాటిల్లకుండా ఎక్కడ, ఏం జరుగుతుందో తెలుసుకోవడం ప్రజల హక్కు. ఈ హక్కులను తగిన విధంగా పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వ యంత్రాంగాలది. పాలనలో పారదర్శకత, ప్రవర్తనలో ప్రజా విధేయత ఉన్న పాలక పక్షాల నుంచి దాపరికం లేని సమాచారాన్ని ఆశించవచ్చు. కానీ, అందుకు భిన్నంగా వ్యవహరించే ప్రభుత్వాల నుంచి, నిజాలను మాట్లాడితే సహించలేని పాలకుల నుంచి పచ్చి నిరంకుశ ధోరణులను ఎదుర్కోవల్సిన దుస్థితిలోకి నేడు మీడియా నెట్టివేయబడింది. దృశ్య, శ్రవ్య మాధ్యమాలకు తోడు డిజిటల్ మీడియా ఇప్పుడు అందుబాటులోకి వచ్చింది. పత్రికలు, ప్రసార సాధనాలు చాలావరకు ప్రభుత్వం గుప్పెట్లో బంధి అయి అధికార పక్షానికి బాకా వ్యవస్థలుగా మారిపోయాయి. మోడీ ప్రభుత్వ హయాంలో మన దేశంలో పత్రికాస్వేచ్ఛ, భావ ప్రకటనా స్వేచ్ఛ దారుణాతిదారుణంగా హరించుకుపోయాయి. కోట్ల రూపాయల పెట్టుబడులతో నడిచే ప్రధాన మీడియాపై బీజేపీ గట్టి నియంత్రణ సాధించింది. దాని ఏలుబడిలో ఎన్ని విధానపరమైన వైఫల్యాలు జరిగినా, ఎన్ని వ్యూహాత్మక విద్వేషాలు రగిలినా మీడియా నుంచి పొగడ్తలను, సమర్థింపులను మాత్రమే కోరుకుంటోంది. కొద్దిపాటి ప్రజాపక్ష మీడియా సంస్థలూ, కొంతమంది జనహిత జర్నలిస్టులూ వారి పాలనా వైఫల్యాలను, దుర్మార్గాలను గొంతెత్తి చెప్పబోతే దారుణమైన అణచివేతకు, వేధింపులకూ బరితెగిస్తోంది. జర్నలిస్టు కప్పన్పై ఉపా కేసు బనాయించి రెండేండ్లు జైల్లో ఉంచింది. సామాజిక కార్యకర్త దిశారవిని తీవ్రంగా వేధించింది. రైతు ఉద్యమ వార్తలను రాసినందుకు న్యూస్క్లిక్ సంపాదకుడు పుర్కాయస్తపై దేశద్రోహ కేసు బనాయించి, జైల్లో పెట్టింది. ప్రజల పక్షాన రాసిన, మాట్లాడిన అనేకమంది జర్నలిస్టులను, సామాజిక కార్యకర్తలను వెంటాడి వేధించటం, దాడులు చేయించటం, తీవ్రమైన కేసులు మోపటం వంటి కక్షపూరిత చర్యలతో భయోత్పాతం సృష్టించటం ఒక విధానంగా కొనసాగిస్తోంది. ఈ కుట్రపూరిత ఆచరణ వల్లనే ప్రజాస్వామ్య దేశంగా చెప్పుకునే మనదేశం పత్రికాస్వేచ్ఛలో ప్రపంచంలో 161వ స్థానానికి దిగజారిపోయింది! అయినా తగ్గేదే లేదన్నట్టు యోగీ సర్కార్ ప్రభుత్వ వ్యతిరేక డిజిటల్ మీడియాను కట్టడి చేయడానికి నూతన డిజిటల్ మీడియా విధానాన్ని తెర మీదకు తెచ్చింది. దీనికి యోగి కొలమానాలూ సైతం నిర్దేశించారు. వెరసి యోగీ ప్రభుత్వం 'సంఘ వ్యతిరేక', 'జాతి వ్యతిరేక' ప్రచారం చేసే వారిని చట్ట రీత్యా శిక్షిస్తారు. ఇది కచ్చితంగా భావ ప్రకటనా స్వేచ్ఛను కట్టడి చేయడమే. గుణ దోష నివారణ ప్రభుత్వాల గుప్పెట్లో ఉండటం అత్యంత ప్రమాదకరం. భావ ప్రకటన, పత్రికాస్వేచ్ఛ రాజ్యాంగం కల్పించిన హక్కు. దానిని కఠినంగా తొక్కిపెట్టాలనుకోవడం నియంతృత్వానికి దారి తీస్తుంది. పీటీఐ వార్షికోత్సవంలో 'మీడియా ఒత్తిడులకు లొంగకుండా, ఎవరికీ భయపడకుండా ధైర్యంగా ప్రజలకు నిజాలు తెలియజేయాలి. దేశాన్ని, సమాజాన్ని తీర్చిదిద్దడంలో ఫోర్త్ ఎస్టేట్ ది కీలక పాత్ర' అన్న రాష్ట్రపతి మాటలకు యోగీ సర్కార్ చేతలతో విలువ లేకుండా చేసింది. హిట్లర్ తదితర నియంతలు ఇలాంటి అణచివేత చర్యలకే పాల్పడి, చరిత్ర హీనులుగా మిగిలిపోయారు. ఈ పాలకులు కూడా ఆ దిశగానే పరుగులు పెడుతున్నారు.



## మరమ్మతులు, పునరుద్ధరణకు వారంలో టెండర్లు..

### అధికారులకు మంత్రి ఆదేశాలు



**హైదరాబాద్, :** భారీ వర్షాలకు తెగిపోయిన చెరువుకట్టలు, కెనాల్స్ పునరుద్ధరణకు వారం రోజుల్లో టెండర్లు పిలవాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నీటిపారుదల శాఖాధికారులను ఆదేశించారు. చెరువులు, కాలువల పునరుద్ధరణతో పాటు పాక్షికంగా దెబ్బతిన్న చెరువులు, కాలువల మరమ్మతులకు కూడా టెండర్ల ప్రక్రియను తక్షణమే పూర్తి చేయాలన్నారు. వెంటనే పాలనా పరమైన అనుమతులు తీసుకుని శుక్రవారం ఉదయానికి ఆన్‌లైన్‌లో టెండర్లు అప్‌డేట్ చేయాలని ఆయన అధికారులకు సూచించారు. రాష్ట్రంలో తాజాగా సంభవించిన వరదల ఉధృతికి జరిగిన నష్టంపై నీటిపారుదల శాఖాధికారులతో ఎర్రమంజిల్ కాలనీ జలసౌధలోని నీటిపారుదల శాఖా కార్యాలయం నుంచి మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో నీటిపారుదల శాఖా ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి రాహుల్ బొజ్జా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్,ఈఎన్సీలు అనిల్ కుమార్, నాగేందర్ రావు, హరేరాం, శంకర్, నీటిపారుదల శాఖ సలహాదారు ఆదిత్యా దాస్ నాథ్, డిప్యూటీ ఈఎన్సీ కె.శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజినీర్లు ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ఇంతటి వర్షపు ఉధృతిలోనూ విధుల్లో నిమగ్నమయి పనిచేసిన నీటిపారుదల శాఖా సిబ్బందిని ఆయన అభినందించారు. అయితే అదే సమయంలో తాను స్వయంగా క్షేత్ర స్థాయిలో పర్యటించినపుడు కొన్ని వాస్తవాలు వెలుగు చూశాయన్నారు. రెగ్యులేటరీలు, షట్టర్లు పనిచేస్తున్నాయా లేదా అన్న పరిశీలన కనిపించలేదన్నారు. తద్వారా విపత్తులు సంభవించినప్పుడు దుష్పరిణామాలు చోటు చేసుకుంటు న్నాయన్నారు. ఒక దగ్గర రెగ్యులేటరీ జామ్ అయ్యిందన్న ఆయన.. మరోచోట షట్లర్ ఎత్తుతుంటే తెగిపోయిందన్నారు. ఈ తరహా సంఘటనలు మరోసారి పునరావృతం అయితే ఉపేక్షించబోమని ఆయన హెచ్చరించారు. ఇటువంటి సంఘటనలు చోటు చేసుకుంటే అందుకు చీఫ్ ఇంజనీర్లే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు.

## పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం..

### ఆ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్



**అమరావతి,:** ఏపీని వర్షాలు వీడటం లేదు. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడింది. వచ్చే 2 రోజుల్లో ఉత్తరం వైపు నెమ్మదిగా కదులుతుందని ఐఎండీ అంచనా వేసింది. ఈ నేపథ్యంలోనే పార్వతీపురం మన్యం, అల్లూరి, ఏలూరు జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేశారు వాతావరణ శాఖ అధికారులు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ, అనకాపల్లి కోనసీమ, ఎన్టీఆర్ తూర్పు, పశ్చిమ గోదావరి, పల్నాడు జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. అయితే.. అల్పపీడనం ప్రభావం వల్ల రాగల 24 గంటలో ఉత్తరాంధ్ర లో కొన్ని జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. కోస్తాంధ్ర అంతట వర్షాలు ఉంటాయని తెలిపారు. అయితే.. ఇవాళ అనకాపల్లి జిల్లా చోడవరం 11సెంటీమీటర్ల అత్యధిక వర్షపాతం నమోదు అయినట్లు తెలిపారు. తీరంలో 30 నుంచి 40 కిలో మీటర్లు వేగంతో ఈదురు గాలులు వీస్తాయని, మత్యకారుల వేట వెళ్లవెద్దంటూ హెచ్చరికలు జారీ చేశారు. అయితే.. ఇటీవల కురిసిన వర్షాలకే ఏపీలోని పలు జిల్లాల్లో ప్రజా జీవనం అస్తవ్యస్థమైంది. ముఖ్యంగా విజయవాడలో వరదలు బీభత్సం సృష్టించాయి. గత ఐదు రోజులుగా విజయవాడలోని కొన్ని ప్రాంతాల్లో ఇళ్లు నీట మునిగిపోయాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఏపీ సీఎం చంద్రబాబు గత ఐదు రోజులుగా విజయవాడలోనే ఉంటూ.. పరిస్థితిని సమీక్షిస్తున్నారు. వరదలతో నిరాశ్రులైన వారిని ఆదుకోవడానికి సహాయక చర్యలు చేపడుతున్నారు. ఆహారం, నిత్యావసర సరుకులు ఇలా అన్ని బాధితులకు సమకూర్చుతున్నారు. ఇప్పుడిప్పుడు కొంత ఉపశమనం కలుగుతుందనగా.. మళ్లీ బంగాళాఖాతంలో అల్పపీడనం చోటు చేసుకోవడంతో ఏపీ ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. విజయవాడలో ఈ రోజు ఉదయం మరోసారి వర్షం కురిసింది. ఇదేకాకుండా.. బుడమేరుకు వరద పెరగడంతో బెజవాడ వాసుల్లో భయం మొదలైంది. అయితే.. వరద ప్రభావిత ప్రాంతాల్లో సీఎం చంద్రబాబు పర్యటిస్తూ బాధితులకు ధైర్యం చెబుతున్నారు. పంటు మీద ఏలూరు కాలువ దాటి బుడమేరు ముంపును పరిశీలించారు సీఎం చంద్రబాబు. గండ్లు పడిన ప్రాంతాల్లో జరుగుతున్న పనులపై అధికారులతో చర్చించారు. దెబ్బతిన్న పంటల వివరాలు అడిగి తెలుసుకున్నారు చంద్రబాబు.


## నేటి నుంచి రాహుల్ గాంధీ ఎన్నికల ప్రచారం..

### శివసేన, ఎన్సీపీలతో జోడి..!



కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎన్నికల ప్రచారం స్టార్ట్ చేశారు. త్వరలో మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయి. ఈ ఎన్నికల ప్రచారాన్ని ఇవాల్టి ( గురువారం) నుంచి లోక్ సభ ప్రధాన ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ప్రారంభించనున్నారు. ఈ ప్రచారంలో రాహుల్ తో పాటు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే సైతం పాల్గొననున్నారు. ఇక, రాహుల్ గాంధీ మధ్యాహ్నం 1 గంటకు వాంగిలో మాజీ రాష్ట్ర మంత్రి, దివంగత పతంగరావు కదమ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఆ తర్వాత 1.45 గంటలకు కడేగావ్‌లో నిర్వహించే బహిరంగ సభలో పాల్గొంటారు అని జాతీయ కాంగ్రెస్ ఎక్స్ వేదికగా ఈ విషయాన్ని వెల్లడించింది. ఇక, 288 స్థానాలున్న మహారాష్ట్ర అసెంబ్లీకి శివసేన (యూబీటీ) ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వం వహిస్తుండగా.. శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ(ఎస్పీ), కాంగ్రెస్ కలిసి కూటమిగా ఈ ఎన్నికల్లో పోటీ చేయనున్నాయి. ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ, బీజేపీ మహాయుతి కూటమిగా మరోసారి కలిసి బరిలోకి దిగుతున్నాయి. ఈ సారి ఎన్నికల్లో బీజేపీ 160 నుంచి 170 సీట్లలో విజయం సాధించడమే లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ఏడాది మహారాష్ట్రలో లోక్‌సభ ఎన్నికలు జరిగాయి. 48 లోక్‌సభ స్థానాలకు గాను బీజేపీ 23 స్థానాలు, శివసేన 18 స్థానాలు, నేషనలిస్ట్ కాంగ్రెస్ 4 స్థానాలు, కాంగ్రెస్ 2, స్వాభిమాని పక్ష ఒకస్థానంలో విజయం సాధించాయి. ని

## వరద ప్రాంతాల్లో శానిటేషన్ పనులను పర్యవేక్షించిన మంత్రి నారాయణ



విజయవాడ వరద ప్రాంతాల్లో శానిటేషన్ పనులను మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ పర్యవేక్షించారు. చీపురు చేత పట్టి పారిశుద్ధ్య పనులు ప్రారంభించారు నారాయణ. నిర్దేశించిన ప్రాంతాల్లో శానిటేషన్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి నారాయణ ఆదేశించారు. ఇళ్లను శు భ్రం చేసి యజమానులకు అప్పగించాలని ఆదేశించారు మంత్రి నారాయణ. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. విజయవాడలో గతంలో ఎప్పుడూ లేనంత వరదతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, వరద ప్రాంతాల్లో మొదటి రోజు ప్రజలను రక్షించేందుకు వెళ్లిన బోట్లు, ట్రాక్టర్లు కూడా బోల్తా పడ్డాయన్నారు. వరద బాధితులందరికీ సరిపడా ఆహారం, తాగునీరు, పాలు, బిస్కట్లు, పండ్లు అందించేలా సీఎం చంద్రబాబు అన్ని చర్యలు తీసుకున్నారని ఆయన వెల్లడించారు. ఇప్పటివరకూ 80 శాతం వరద తగ్గిందని, వరద బాధితులకు రేపటి నుంచి నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని సీఎం ఆదేశించారని ఆయన తెలిపారు. పారిశుధ్యం పనులు శరవేగంగా జరుగుతున్నాయని మంత్రి నారాయణ తెలిపారు. మొత్తం 10 వేల మంది పారిశుధ్య కార్మికులు చెత్త తొలగింపు, బ్లీచింగ్ చల్లే పనుల్లో ఉన్నారని, అత్యాధునిక యంత్రాలు ఉపయోగించి చెత్తను త్వరితగతిన తొలగించేలా ఏర్పాట్లు చేశామని ఆయన పేర్కొన్నారు. నిన్న ఒక్కరోజే బాధితులకు 26 లక్షల వాటర్ బాటిల్స్,10 లక్షల బిస్కట్ ప్యాకెట్లు, 8లక్షల పాల ప్యాకెట్లు సరఫరా చేశామని ఆయన అన్నారు.

# మళ్ళీ మంటలు



మూడు నెలలుగా కాస్తంత ప్రశాంతత నెలకొన్నట్టుందనుకొనే లోగా కథ మళ్ళీ మొదటి కొచ్చింది. మణిపూర్‌లో శాంతి మూణ్ణాళ్ళ ముచ్చటే అయింది. కల్లోలిత ఈశాన్య రాష్ట్రంలో మెయితీల ప్రాబల్య మున్న కొన్ని ప్రాంతాల్లో ఆది, సోమవారాల్లో మునుపెన్నడూ లేని డ్రోన్ దాడులతో దేశం ఉలిక్కి పడింది. ఇప్పటి దాకా భావిస్తున్నట్టు ఇది కేవలం రెండు వర్గాల మధ్య జాతి, మతఘర్షణలే అనుకోవడానికి వీల్లేదని తేలిపోయింది. ముందుగా వేసుకున్న ఒక పథకం ప్రకారం, వ్యవస్థీకృతంగా సాగిస్తున్న యుద్ధనేరాల స్థాయికి దాడులు చేరిపోయాయి. మణిపూర్‌లో ఘర్షణలు తగ్గిపోయాయంటూ ప్రధాని మోదీ చెప్పిన మాటల్లో పస లేదని క్షేత్రస్థాయి సంఘటనలతో స్పష్టమైంది. పైగా భారత భూభాగం లోపలే, సాక్షాత్తూ దేశ పౌరులపైనే ఇలా సైనిక వ్యూహంతో డ్రోన్ దాడులు మొత్తం ఈ ప్రాంతాన్నే భయంలోకి నెట్టి, అస్థిరపరచే కుట్రగా కనిపిస్తోంది. మయన్మార్‌లో జుంటాపై ప్రజాస్వామ్య అనుకూల వేర్పాటువాదులు సాగించే ఈ యుద్ధతంత్రం ఇక్కడ దర్శన మివ్వడం సరిహద్దుల ఆవల ప్రమేయాన్ని చూపుతోంది. ఇది ఆందోళనకరమైన పరిణామం. అత్యాధునిక సాంకేతిక జ్ఞానంతో కూడిన డ్రోన్ల ద్వారా తీవ్రవాదులు రాకెట్ చోదిత గ్రెనేడ్లను ప్రయోగించడంతో ఆదివారం పలువురు గాయపడ్డారు. సోమవారం సైతం మరో గ్రామంపై ఇదే పద్ధతిలో డ్రోన్ దాడులు జరిగాయి. మణిపూర్‌లో హింస కొంతకాలం నుంచి ఉన్నదే అయినా, ఇలా పౌరులపై డ్రోన్లతో బాంబులు జారవిడవడం ఇదే తొలిసారి. అదీ రాష్ట్ర ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్‌కు వ్యతిరేకంగా గిరిజనుల ఆధిక్యం ఉన్న కొన్ని జిల్లాల్లో కుకీ – జో వర్గాలు నిరసన ప్రదర్శనలు జరి పిన మర్నాడే ఈ ఘటనలు జరగడం గమనార్హం. యుద్ధాల్లో వాడే ఇలాంటి వ్యూహాలను ఇలా అనూహ్యంగా అందరిపై ప్రయోగించి, ఉద్రిక్తతల్ని పెంచినది కుకీలే అన్నది పోలీసుల ఆరోపణ. అదెలా ఉన్నా, ఇది మన నిఘా సంస్థల వైఫల్యానికీ, తీవ్రవాదుల కట్టడిలో మన భద్రతాదళాల వైఫల్యానికీ మచ్చుతునక. పరిస్థితి తీవ్రతను గుర్తించిన ప్రభుత్వం మణిపూర్‌లో జరిగిన డ్రోన్ దాడులను నిశితంగా అధ్యయనం చేసేందుకు ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. తీవ్ర వాదులు ఎలాంటి డ్రోన్లను వాడారన్నది మొదలు పలు అంశాలను ఈ కమిటీ నిశితంగా పరిశీలించనుంది. భవిష్యత్తులో ఇలాంటి దాడులు జరగకుండా నివారించేందుకు ఎలాంటి చర్యలు చేపట్టా లన్న దానిపై నివేదిక సమర్పించనుంది. అయితే గతేడాది మేలో మొదలైన హింసాకాండ చివరకు ఈ స్థాయికి చేరిందంటే, ఇప్పటికీ చల్లారలేదంటే తప్పు ఎక్కడున్నట్టు? ఉద్రిక్తతల్ని చల్లార్చి, విభేదాలు సమసిపోయేలా చూడడంలో స్థానిక పాలనా యంత్రాంగం ఇన్ని నెలలుగా విఫలమైందన్న మాట. కొండ ప్రాంతాలకూ, లోయ ప్రాంతాలకూ మధ్య బఫర్ జోన్లు పెట్టి, భద్రతాదళాల మోహరింపుతో శాశ్వతంగా శాంతి భద్రతల్ని కాపాడగలమని పాలకులు భావిస్తే పిచ్చితనం. అసమర్ధ పాలనతో పాటు అనేక ఆరోపణలు ఎదుర్కొంటున్న ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్ మాత్రం కుర్చీ పట్టుకొని వేలాడుతూ, ఆ మధ్య కూడా గొప్పలు చెప్పారు. తాము నియమించిన శాంతిదూతలు గణనీయమైన పురోగతి సాధించారనీ, ఆరు నెలల్లో శాంతి తిరిగి నెలకొంటుందనీ ఊదరగొట్టారు. ఆ మాటలన్నీ నీటిమూటలేనని తాజా ఘటనలు ఋజువు చేశాయి. పైపెచ్చు, తాజాగా ఆధునిక సాంకేతికత సాయంతో, అత్యాధునిక ఆయుధాలతో సాగుతున్న దాడులను బట్టి చూస్తే, కొన్ని వర్గాలకు దేశం వెలుపల నుంచి అన్ని రకాల వనరులు అందుతున్నట్టు అనుమానం బలపడుతోంది. దేశ సమగ్రత, సార్వభౌమత్వానికే ముప్పుగా పరిణమించే ఇలాంటి పరిస్థితుల్లో పాలకులు కుంభకర్ణ నిద్ర పోతే పెను ప్రమాదం. శతాబ్దాలుగా అనేక సంక్షోభాలను ఎదుర్కొని, తమ మట్టినీ, మనుగడనూ కాపాడుకొన్న చరిత్ర మణిపూర్ ప్రజలది. అలాంటి ప్రాంతాన్ని పేరుకు మాత్రమే భారత్‌లో భూభాగంగా చూడక, ఆ ప్రాంత ప్రజల బాగోగులు, అక్కడి శాంతి సుస్థిరతలు తాము పట్టించుకుంటామని పాలకులు నిరూపించుకోవాల్సిన సమయమిది. 2023 నుంచి కుకీలు, మెయితీల మధ్య ఘర్షణలతో ఈశాన్య రాష్ట్రం అట్టుడుకుతోంది. ఎక్కడ ఏ వర్గం ప్రాబల్యం ఎక్కువగా ఉంటే, అక్కడ అది ఆ వర్గపు అడ్డాగా ఇప్పటికే మణిపుర్ అనేక జోన్లుగా అనధికారంగా చీలిపోయింది. ఇంటిలోని ఈ గుండెల మీద కుంపటి చాలదన్నట్టు, ఆ పక్కనే మన దేశానికి సరిహద్దులు సైతం అంతే ఉద్రిక్తంగా తయారయ్యాయి. జుంటాకూ, తిరుగు బాటుదారులకు మధ్య ఘర్షణలతో మయన్మార్ రగులుతోంది. ఇటీవలి రాజకీయ సంక్షోభంతో పొరుగున బంగ్లాదేశ్‌తో వ్యవహారం అస్తుబిస్తుగా ఉంది. ఈ గందరగోళ భూభౌగోళిక వాతావరణం మణిపూర్ వ్యవహారాన్ని మరింత సున్నితంగా మార్చేస్తోంది. అంతా బాగానే ఉందనడం మాని, ఇప్పటికైనా బీజేపీ డబుల్ ఇంజన్ సర్కార్ తాము అనుసరిస్తున్న ధోరణిని పునస్సమీక్షించుకోవాలి. మణిపూర్ మరో యుద్ధభూమిగా మిగిలిపోకూడదనుకుంటే, మన పాలకులకు కావాల్సింది రాజకీయ దృఢసంకల్పం, చిత్తశుద్ధి. దేశ అంతర్గత భద్రతకే ముప్పు వాటిల్లే ప్రమాదాన్ని గమనించి, తక్షణ నష్టనివారణ చర్యలు చేపట్టాలి. ఏ ఒక్క వర్గానికో కొమ్ము కాయడం మాని, పెద్దన్న తరహాలో అన్ని వర్గాల ప్రజల మధ్య స్నేహ సౌహార్దాలు నెలకొనేలా నిజాయతీగా కృషి చేయాలి. సంబంధిత వర్గాలన్నిటితో రాజకీయ చర్చలు సాగించాలి. ఘర్షణల్ని పెంచిపోషిస్తున్న అంతర్లీన అంశాలను గుర్తించి, వాటిని ముందుగా పరిష్కరించాలి. తాత్కాలిక సర్దుబాటు కాక శాశ్వత శాంతిస్థాపనకై చర్చించాలి. ఇప్పటికైనా పాలకులు వివేకాన్ని చూపగలిగితే, మణిపుర్‌ను మంటల్లో నుంచి బయటపడేయవచ్చు. లేదంటే దేశమంతటికీ కష్టం, నష్టం.

# చట్టాలు చేస్తే చాలా?



దేశాన్ని కదిలించిన 'అభయ' ఉదంతం దెబ్బతో బెంగాల్ కొత్త కఠిన చట్టంతో ముందుకొచ్చింది. అత్యాచార దోషులకు ఏకంగా మరణశిక్ష వేయాలంటూ మమతా బెనర్జీ సర్కార్ అత్యాచార నిరోధక బిల్లు 'అపరాజిత'ను తీసుకొచ్చింది. కోల్‌కతాలో రాష్ట్ర ప్రభుత్వ సారథ్యంలోని ఆర్జీ కర్ ఆస్పత్రిలో ట్రైనీ మహిళా డాక్టర్ ఒకరిని గత నెలలో దారుణంగా రేప్ చేసి, చంపేసిన ఘటనతో రెండు రోజులు ప్రత్యేకంగా సమావేశమైన బెంగాల్ అసెంబ్లీ మంగళవారం ఏకగ్రీవంగా ఈ బిల్లును ఆమోదించింది. దర్యాప్తును వేగవంతం చేసి, బాధితులకు సత్వరమే న్యాయాన్ని అందించి, దోషులకు కఠిన శిక్షలు విధించడానికే ఈ కొత్త బిల్లు తెచ్చామని సర్కార్ చెబుతోంది. బాధిత మహిళల బిల్లు గనక ప్రతిపక్షాలన్నీ కాదనే ధైర్యం చేయలేక తలూపుతూనే, మమత రాజీనామా డిమాండ్‌ను విడవకుండా వినిపిస్తున్నాయి. రాష్ట్రపతి ఆమోదం పొందితే కానీ బిల్లు చట్టం కాదు గనక, బాధ్యత కేంద్రం మీదకు నెట్టేసి రాజకీయంగా మార్కులు సంపాదించే పనిలో మమత ముందడుగు వేస్తున్నారు. అత్యాచారాలు, లైంగిక నేరాల నుంచి మహిళలు, పిల్లలకు మరింత రక్షణ కల్పించే విధంగా చేపట్టిన 'అపరాజిత మహిళా, శిశు రక్షణ బిల్లు–2024'లో మమత సర్కార్ పలు కొత్త అంశాలను పొందుపరిచింది. 21 రోజుల్లో దర్యాప్తు పూర్తి చేసేందుకు వీలుగా అపరాజిత టాస్క్‌ఫోర్స్ పేరిట ప్రత్యేక పోలీసు బలగాన్ని ఏర్పాటు చేస్తుందీ బిల్లు. కేంద్రం ఇటీవల తెచ్చిన కొత్త న్యాయచట్టాలు భారతీయ న్యాయసంహిత (బీఎన్ఎస్), భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బీఎన్ఎస్ఎస్), అలాగే పోక్సో చట్టంలోని అంశాలను మించినవి కొన్ని 'అపరాజిత'లో ఉన్నాయి. పోక్సో కింద 3 నుంచి 5 ఏళ్ళ జైలుశిక్ష, జరిమానా విధించేందుకే వీలుండగా, ఈ సరికొత్త బెంగాల్ అత్యాచార నిరోధక బిల్లు కింద 7 నుంచి పదేళ్ళ శిక్ష తప్పదు. పోక్సో కింద బాధిత చిన్నారి సాక్ష్యాన్ని 30 రోజులలోగా రికార్డ్ చేసి, ఏడాది లోగా విచారణ పూర్తి చేయవచ్చు. అపరాజిత మాత్రం వారం రోజుల్లోనే సాక్ష్యం రికార్డు చేయడం, నెల రోజుల్లో ప్రత్యేక కోర్ట్ విచారణ పూర్తి తప్పనిసరి చేసింది. బాధిత కుటుంబాలకు సత్వర న్యాయం అందించేందుకు ఈ బిల్లు ఉపయుక్తమే. అలాగే, అత్యాచార దోషులకు పెరోల్ సైతం లేని యావజ్జీవ కారాగారవాస శిక్ష తప్పదు. రేప్, లేదా గ్యాంగ్‌రేప్ ద్వారా బాధితుల మరణానికో, జీవచ్ఛవంగా మారడానికో కారణమైన దోషులకు ఉరిశిక్ష విధింపు కూడా కోపోద్రిక్త ప్రజానీకానికి కొంత ఊరట. అలా బీఎన్ఎస్, బీఎన్ఎస్ఎస్‌లకు మించి కఠినంగా ఈ కొత్త బిల్లును తీర్చిదిద్దడం నేరగాళ్ళకు సింహస్వప్నమే. అందుకే, అపరాజిత బిల్లును కనీవినీ ఎరుగని ప్రయత్నంగా పేర్కొంటూ, "దేశానికి మార్గదర్శి బెంగాల్" అనే హ్యాష్‌ట్యాగ్ ఇప్పుడు సోషల్ మీడియా వేదికల్లో ట్రెండ్ అవుతోంది. మహిళలపై నేరాలను ఏ మాత్రం సహించని వ్యక్తిగా, నాయకురాలిగా దీదీని చూపించే ప్రయత్నమూ జరుగుతోంది. కానీ, అదే సమయంలో దిగజారు తున్న ప్రతిష్ఠను నిలబెట్టుకొనేందుకే ఆమె ఈ బిల్లు తెచ్చారనే విమర్శలూ వినిపిస్తున్నాయి. అభిప్రా యాలు, అనివార్యతలు ఏమైనా... స్త్రీలు, పిల్లల రక్షణకంటూ చేసే ఏ సర్కారీ కొత్త ప్రయత్నాన్ని తీసిపారేయాల్సిన పని లేదు. ప్రతి చర్యనూ స్వాగతించాల్సిందే. నిజానికి, మహిళల రక్షణ నిమిత్తం 2019లోనే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చరిత్రాత్మకమైన 'దిశ' చట్టాన్ని తీసుకొచ్చింది. 2020లో మహారాష్ట్ర సైతం అత్యాచార బాధిత స్త్రీల పక్షాన నిలుస్తూ, దోషులకు కఠినశిక్షలతో 'శక్తి' బిల్లు పాస్ చేసింది. శాంతిభద్రతలే కాదు... సాధారణ ప్రజాపరిరక్షణ రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యతే గనక స్థానికంగా ఇలాంటి కట్టుదిట్టమైన శాసన నిర్మాణాన్ని తప్పు పట్టలేం. కానీ, ఈ చట్టాలన్నీ గవర్నర్ వద్దో, లేదంటే ఆపైన రాష్ట్రపతి వద్దో ఆఖరి ఆమోదముద్ర కోసం నేటికీ ఎదురుచూస్తూనే ఉండడం విషాదం. తాజా అపరాజితకూ ఆ గతి తప్పకపోవచ్చు. రాష్ట్రస్థాయిలో చేస్తున్న ఈ తరహా చట్టాలకు ఆమోదం తెలపడానికి ఢిల్లీ గద్దె మీది పెద్దలకు అభ్యంతరం ఎందుకో అర్థం కాదు. మహిళా పరిరక్షకులమనే ఘనత తమకే దక్కాలన్న రాజకీయాలే తప్ప, ఇతరేతర కారణాలూ కనబడడం లేదు. దేశానికి అంతర్జాతీయ ఖ్యాతి తెచ్చిన మహిళా రెజ్లర్లు సైతం తమపై లైంగిక వేధింపులు జరుగుతున్నాయంటూ వీధికెక్కి పోరాడినా, చీమ కుట్టినట్టయినా లేని పాలకుల నుంచి ఇంకేం ఆశించగలం? ఆ మాటకొస్తే స్త్రీలకు అండగా తామున్నామని ఢిల్లీ పెద్దలు ఆచరణలో నమ్మకం కలిగించలేకపోవడం కూడా రాష్ట్రాల్లో కొత్త చట్టాలకు కారణమని విస్మరించలేం. కఠిన చట్టాలు చేయడం మంచిదే కానీ, కేవలం చట్టాల రూపకల్పనతో లక్ష్యం నెరవేరుతుందా అన్నది బేతాళప్రశ్న. కొన్ని లోటుపాట్లున్నా పాత చట్టాల మొదలు పుష్కరకాలం క్రితపు 'నిర్భయ' చట్టం దాకా మన దగ్గర చట్టాలకు కొదవ లేదు. అమలులో చిత్తశుద్ధి లోపమే సమస్య. అపరిచితు లొచ్చి అత్యాచారం జరిపేలా అభద్ర వాతావరణం, అసమర్థ గస్తీ, అధ్వాన్న దర్యాప్తు నెలకొన్నాయంటే ఆ తప్పు పాలకులదేగా! అదే సమయంలో సామాజికంగా, సాంస్కృతికంగా మనుషుల మానసిక కాలుష్యానికి కారణమై, నేరాలకు ప్రేరేపిస్తున్న అంశాలను అరికట్టేందుకు నిజాయతీగా మనందరం చేస్తున్నదేమిటో ఆలోచించుకోవాలి. ఆత్మపరిశీలనా చేసుకోవాలి. ప్రతిపక్ష పాలిత కోల్ కతాలో 'అభయ' జరిగిందని బీజేపీ, అధికార బీజేపీ పాలిత హాథ్రస్, ఉన్నావ్‌లలో జరిగిందేమిటని విపక్షాలు పరస్పర దూషణలు చేసుకోవడం వల్ల ప్రజలకు ఒరిగేదేమీ లేదు. రాజకీయంగా పైచేయికై పోరాడే కన్నా సురక్షితమైన పాఠశాలలు, పనిప్రదేశాలు, సత్వరం స్పందించే రక్షక వ్యవస్థ లాంటి ప్రాథమిక అంశాలపై దృష్టి పెడితే అందరికీ మంచిది. అది లేకపోవడమే అసలు సమస్య.

# గాజాలో 24గంటల్లో 42మంది మృతి

### మొదటి దశ పోలియో డ్రైవ్ పూర్తి- కాల్పుల విరమణపై అమెరికా నిజాయితీగా వ్యవహరించాలన్న హమాస్

గాజా : గాజాలో ఇజ్రాయిల్ కొనసాగిస్తున్న దాడుల్లో గత 24గంటల్లో 42మంది పాలస్తీనియన్లు మరణించారు. 107మంది గాయపడ్డారు. బురెజి, మఘజి శరణార్థ శిబిరాల్లో పెద్ద ఎత్తున పేలుళ్ళు వినిపిస్తుండగానే డేర్ ఎల్ బాలా నగరంలో పాలస్తీనా చిన్నారులకు పోలియో వ్యాక్సినేషన్ కార్యక్రమం కొనసాగింది. పోలియో వ్యాక్సిన్లు వేయాల్సి వున్నందున మానవతా దృక్పథంతో కాల్పులకు విరామం ప్రకటించాలని కోరినా ఇజ్రాయిల్ అందుకు అంగీకరించకపోవడంతో ఈ రెండు శిబిరాల్లో దాడులు కొనసాగాయి. మరోపక్క వెస్ట్ బ్యాంక్పై మిలటరీ సాగిస్తున్న దాడులు 8వ రోజుకు చేరుకున్నాయి. ఇప్పటివరకు ఏడుగురు చిన్నారులతో సహా 33మంది పాలస్తీనియన్లు మరణించగా, 130మంది గాయపడ్డారు. ఎక్కువ మరణాలు జెనిన్ నగరంలో చోటు చేసుకున్నాయి. నామా కాలేజీలో తల దాచుకున్న శరణార్థులపై దాడులు జరగడంతో ఆరుగురు పాలస్తీనియన్లు మరణించారు. డజన్ల సంఖ్యలో బాధితులు శిధిలాల కింద కూరుకుపోయారు. దాదాపుగా గత 11మాసాలుగా కొనసాగుతున్న దాడుల్లో 40,861మంది మరణించగా, 94,398మంది గాయపడ్డారు. వారం రోజుల పాటు సాగిన రఫా ఆపరేషన్లో 200మంది పాలస్తీనియన్లను హతమార్చినట్లు ఇజ్రాయిల్ మిలటరీ ప్రకటించింది. రఫాలో తాల్ అజ్ సుల్తాన్ ఏరియాలో డజన్ల సంఖ్యలో ఆయుధాలను కనుగొన్నారు. ఇళ్ళల్లో కూడా కొన్ని ఆయుధాలను కనుగొన్నామని మిలటరీ తెలిపింది. నుస్రత్ శరణార్థ శిబిరంలో ఒక ఇంటిపై జరిగిన వైమానిక దాడిలో పలువురు మరణించారని మీడియా వార్తలు తెలిపాయి. ఈ శిబిరంపై బుధవారమే రెండు దాడులు జరిగాయి. ఇదిలావుండగా, కాల్పుల విరమణ ఒప్పందానికి సంబంధించి కొత్త ప్రతిపాదనలపై ఎలాంటి సమాచారం లేదని హమాస్ తెలిపింది. అమెరికా నుండి తమకు కొత్త ప్రతిపాదనపై అధికారికంగా ఎలాంటి సమాచారం ఎవరూ ఇవ్వలేదని హమాస్ ప్రతినిధి ఒసామా హమ్దాన్ తెలిపారు. అసలు అమెరికా



నిజాయితీగానే ఈ విషయంలో వ్యవహరిస్తోందా లేదా రాబోయే ఎన్నికలను దృష్టిలో వుంచుకుని పైపైకి మాట్లాడుతోందా అని ఆయన ప్రశ్నించారు. ఇక మరిన్ని చర్చలు జరపాలని అనుకోవడం లేదని హమ్దాన్ అన్నారు. ఇజ్రాయిల్ ప్రభుత్వం ప్రతీసారీ తమకు నమ్మక ద్రోహం చేస్తోందని అన్నారు. మేలో ప్రతిపాదించిన కాల్పుల విరమణ ప్రతిపాదననే ఆమోదించాల్సిందిగా అమెరికా నిజాయితీగా ఇజ్రాయిల్పై ఒత్తిడి తేవాలని కోరారు. సెంట్రల్ గాజాలో మొదటి దశ పోలియో వ్యాక్సినేషన్ డ్రైవ్ పూర్తయిందని డబ్ల్యుహెచ్ఓ తెలిపింది. 1,87,000మంది చిన్నారులకు మొదటి డోసులు వేసినట్లు పేర్కొంది. ఏ ఒక్క చిన్నారిని మిస్ అవకుండా వుండేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఇందుకోసం మరో మూడు రోజుల పాటు నాలుగు నిర్దిష్ట ప్రాంతాల్లో వ్యాక్సిన్లు వేయనున్నట్లు ఎక్స్ పోస్టులో పేర్కొంది. తర్వాత దక్షిణ గాజాలో ఈ డ్రైవ్ చేపట్టనున్నారు.